

వాగ్దేవీ.. వందనం

మూలా నక్షత్రం పురస్కరించుకొని దుర్గమ్మను కుటుంబ సమేతంగా దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు. ఆయన సతీమణి భువనేశ్వరి.. మంత్రి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ ఉన్నారు. బుధవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తన కుమార్తె ఆద్యతో కలిసి దుర్గమ్మ సేవలో పాల్గొన్నారు.



ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్
గురువారం అక్టోబరు 10, 2024

అఆఇఈ ఉఊ ఎఏఐ ఒఓఔ అంఅః కఖగఘ చఛజఝ టఠడఢణ తథదధన పఫబభమ యరలవ శషసహ ళక్షఱ

అక్షర రూపిణి.. అమృత వర్షిణి

సరస్వతీ దేవి దర్శనానికి తరలివచ్చిన జనసంద్రం



అక్షరాభ్యాసం



తల్లీ వందనం









తరలివచ్చే భవానీలు

వీణాపాణీ.. చల్లగ చూడమ్మా..

ఇంద్రకీలాద్రి ధగధగ

విద్యాధరీ నమోస్తుతే





అంబరం తాకిన వాద్య సంరంభం





చదువులమ్మకు జేజేలు



దుర్గమ్మకు పట్టు వస్త్రాలు తెస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ......

జయము.. జయము.. దుర్గమ్మ



భక్తి పారవశ్యం

నేటి అలంకారం శ్రీ దుర్గాదేవి

శరన్నవరాత్రి మహోత్సవాల్లో గురువారం జగన్మాత.. శ్రీ దుర్గాదేవి రూపంలో దర్శనం ఇవ్వనుంది.

దర్శన వేళలు: ఉదయం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు...

ఇంద్రకీలాద్రి భక్తజన సంద్రమైంది. మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీదేవి రూపంలోని దుర్గమ్మను దర్శించుకునేందుకు.. లక్షల మంది భక్తులు తరలివచ్చారు. కొండ దిగువన రెండు కిలోమీటర్ల వరకూ క్యూలైన్లు, వాటి పక్కనున్న రహదారులు, ఘాట్‌రోడ్డు మొత్తం భక్తులతో కిక్కిరిశాయి. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా.. సీతమ్మవారి పాదాలు ప్రాంతంలో బారికేడ్లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులన్నీ అర్ధరాత్రి నుంచే భక్తులతో నిండిపోయాయి. అక్కడి నుంచి రాత్రి 12.30 గంటల తర్వాత భక్తులను క్యూలైన్లలోకి వదిలారు. ఆపై బుధవారం అర్ధరాత్రి వరకూ క్యూలైన్లు రద్దీగానే నడిచాయి. వినాయక ఆలయం దగ్గర నుంచి పైవరకు రెండు కిలోమీటర్లకు పైగా భక్తులు రోజంతా కిక్కిరిసి క్యూలైన్లలో కనిపించారు. ఒక్క రోజులో రెండు లక్షల మందికిపైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. సరస్వతీ దేవి రూపంలోని అమ్మ దర్శనానికి విద్యార్థులు, యువత అధికంగా తరలివచ్చారు. ఏడు రోజుల్లో ఇప్పటివరకూ ఆరున్నర లక్షల మందికి పైగా భక్తులు అమ్మను దర్శించుకున్నారు. ఏటా మాదిరిగానే.. ఈసారి కూడా భక్తులు మూలానక్షత్రం రోజు భారీగా పోటెత్తుతారని ముందే అంచనా వేసి పక్కాగా ఏర్పాట్లు చేయడంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. వేకువన మాత్రం భక్తులంతా ఒకేసారి ఘాట్‌రోడ్డు మీదుగా ఆలయం వద్దకు చేరుకోవడంతో కొద్దిసేపు రద్దీ ఏర్పడింది. తర్వాత వారందరినీ క్యూలైన్లలోకి పంపడంతో ఆ తర్వాత నుంచి క్యూలైన్లు సాఫీగా సాగాయి.

ఆలయ అభివృద్ధి పనుల చిత్ర ప్రదర్శన..

ముఖ్యమంత్రి చంద్రబాబు దుర్గమ్మను దర్శించుకుని.. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు బాగా చేశారని కొనియాడటంతో అధికారుల ఆనందానికి అవధులు లేవు. ఆలయంలో అభివృద్ధి పనుల చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేయగా ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న తర్వాత ముఖ్యమంత్రి కుటుంబానికి వేద పండితులు ఆశీర్వచనాన్ని అందజేశారు. తర్వాత సి.హెచ్. ఆంజనేయశాస్త్రి వేదాశీర్వచన మంత్రాల వివరణను తెలియజేయడంతో.. చంద్రబాబు, లోకేశ్ సహా కుటుంబ సభ్యులంతా ఆసక్తిగా విన్నారు. అమ్మవారికి రాజభోగం కింద నివేదించే.. ఐదు రకాల ప్రసాదాలను ముఖ్యమంత్రికి అందజేశారు. వీటిలో పులిహోర, పొంగలి, కట్టెపొంగలి, పాయసం, లడ్డూ ఉన్నాయి. ఈ రాజభోగాన్ని అమ్మవారికి ఎందుకు నివేదిస్తారనే అంశాన్ని ఆలయ అర్చకులు శంకర శాండిల్య వివరించారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే సుజనా చౌదరి, కలెక్టర్ సృజన, విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు ఉన్నారు.



కమనీయం.. నగరోత్సవం

గంగాపార్వతి సమేత మల్లేశ్వర ఉత్సవమూర్తుల ఊరేగింపు

ఈనాడు, డిజిటల్ - అమరావతి, న్యూస్‌టుడే - ఇంద్రకీలాద్రి, చిట్టినగర్, భవానీపురం, కృష్ణలంక

మద్యం దుకాణాల లాటరీ వేదిక మార్పు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లాలో మద్యం దుకాణాలకు లాటరీ నిర్వహించే వేదికను గురునానక్ నగర్‌లోని ఎన్.ఎ.సి. కల్యాణ మండపానికి మార్చారు. ఈ మేరకు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాసరావు ఓ ప్రకటన విడుదల చేశారు. ఇబ్రహీంపట్నంలో జరగాల్సిన లాటరీ వేదికను.. తాజాగా గురునానక్‌కాలనీకి మార్చారు. జిల్లాలో 113 మద్యం దుకాణాలకు దరఖాస్తుల గడువును ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీ రాత్రి 7 గంటల వరకు పొడిగించారు. గురునానక్‌నగర్‌లో ఈ నెల 14న ఉదయం 8 గంటల నుంచి కలెక్టర్ సమక్షంలో మద్యం దుకాణాల కేటాయింపునకు లాటరీ నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

సరిహద్దున.. లెక్కే వేరప్పా!



- వత్సవాయి మండలంలో షాపులకు భారీగా దరఖాస్తులు
- ఒక్కో మద్యం దుకాణానికి వందకు పైగా రాక..
- తెలంగాణ సరిహద్దు ప్రాంతం కావడంతో భలే గిరాకీ

ఈనాడు, అమరావతి

గత ప్రభుత్వ హయాంలోని పరిస్థితులు ఇప్పుడు మారాయి. ఏపీలో నాణ్యమైన మద్యం దొరక్క.. మందుబాబులు సరిహద్దున ఉన్న తెలంగాణ భూభాగంలోకి వెళ్లి తాగేవారు. అక్కడి నుంచి తీసుకొచ్చిన సరకును ఊరూవాడా వెలసిన గొలుసు దుకాణాల్లో విక్రయించేవారు. ఏపీలో ప్రైవేటు మద్యం దుకాణాల ఏర్పాటుకు నోటిఫికేషన్ ఇవ్వడం.. అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉంచడంతోపాటు.. తక్కువ ధరకు నాణ్యమైన సరకు విక్రయిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ ప్రభావం ఎన్టీఆర్ జిల్లాలో తెలంగాణ సరిహద్దున ఉన్న మద్యం దుకాణాల దరఖాస్తులపై పడింది. వీటిని చేజిక్కించుకునేందుకు పెద్దఎత్తున దరఖాస్తు చేస్తున్నారు.

చిన్న మండలం.. అధిక దరఖాస్తులు

తెలంగాణకు సరిహద్దున ఉన్న ఎన్టీఆర్ జిల్లాలో వత్సవాయి మండలంపై పలువురి దృష్టి పడింది. ఈ మండలంలో రెండు షాపులను ఎక్సైజ్ శాఖ నోటిఫై చేసింది. వీటికి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కుప్పలుతెప్పలుగా దరఖాస్తులు వచ్చి పడుతున్నాయి. ఐదేళ్లలో మందుబాబులకు నచ్చిన బ్రాండ్లు దొరకలేదు. కేవలం జె బ్రాండ్లు మాత్రమే విక్రయించేవారు. దీంతో తెలంగాణ భూభాగంలోకి వెళ్లి తాగేవారు. ఊరూపేరూ లేని బ్రాండ్లను తెలంగాణ కంటే అధిక ధరలకు విక్రయించేవారు. ఈదఫా తెలంగాణ వారే ఎక్కువ మంది ఏపీకి వచ్చి తీసుకెళ్తారని దరఖాస్తుదారులు అంచనాకు వచ్చారు. ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న కొత్త ప్రైవేటు మద్యం దుకాణాల్లో ఐదేళ్ల కిందట మాదిరి అన్ని బ్రాండ్ల మద్యంతో పాటు తక్కువ ధరకు దొరకబోతోందన్న అంచనాల కారణంగా ఎక్కువ పడ్డాయి. క్వార్టర్ సీసా రూ.99 కే తీసుకువస్తామని ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబుతోపాటు.. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. దీంతో ఎక్కువ మంది షాపులను దక్కించుకునేందుకు ఎగబడుతున్నారు.

రికార్డు స్థాయిలో సెంచరీ దాటాయి..

వత్సవాయి మండలానికి అటువైపున.. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం ఆనుకుని ఉంటుంది. పెనుగంచిప్రోలులోని లక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి ఆలయానికి తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి వచ్చే భక్తులు వత్సవాయి మండలం నుంచి వస్తుంటారు. ఈ నేపథ్యంలో గిరాకీ బాగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. తెలంగాణకు చెందిన పలువురు సొంతంగా, మరికొందరు ఏపీలోని వారితో కలసి సిండికేట్‌గా ఏర్పడి దరఖాస్తు చేస్తున్నారు. బుధవారం సాయంత్రానికే వత్సవాయి మండలంలో నోటిఫై చేసిన రెండు దకాణాలకు రికార్డు స్థాయిలో ఒక దానికి 108, మరో షాపునకు 100 దరఖాస్తులు రావడం చర్చనీయాంశమైంది. పెనుగంచిప్రోలు మండలంలోని నాలుగు దుకాణాలకు 91, 67, 67, 64, 64 చొప్పున భారీగా వచ్చాయి.

ఇసుమంత అనుమతి ఇసుకంతా ఎగుమతి

వైకాపా నాయకుల దందా | కరిగిపోయిన నిల్వలు



ఈనాడు, అమరావతి

భారీ వర్షాలు.. పొంగిన వాగులు వంకలు.. భారీ వరదల నేపథ్యంలో తవ్వకాల్లో జాప్యంతో ఉమ్మడి జిల్లాలో ఇసుక లభ్యత కష్టంగా మారింది. నిల్వ కేంద్రాల్లో ఇసుక కరిగిపోయింది. ఎన్టీఆర్ జిల్లాలో నామమాత్రంగా మాత్రమే నిలువ ఉంది. మరో పక్షం రోజుల వరకు ఇసుక లభించడం కొంత కష్టంగా మారింది. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు అక్రమంగా ఇసుక తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం పేదలందరికీ ఇసుక అందుబాటులోకి తెచ్చేందుకు 'ఉచిత ఇసుక' విధానం అమల్లోకి తెస్తే కొంత మంది వల్ల అది అపహాస్యమవుతోంది. ఉచితంగా ఇసుక నిల్వ చేసే కేంద్రాల నుంచి ఇసుక నిత్యం హైదరాబాద్‌కు మాత్రం తరలిస్తున్నారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలో తవ్వకాలపై గనుల శాఖ అధికారులు ఇసుక తవ్వకాల ప్రక్రియ చేపట్టారు.

నిల్వ కేంద్రాల్లో ఏదీ..?

ఎన్టీఆర్ జిల్లాలోని కీసర, మాగల్లు, ఆమంచిపల్లి కేంద్రాల్లో మాత్రమే ఇసుక ఉంది. కొరత ఏర్పడిన ప్రారంభంలోనే కీసర నిల్వ కేంద్రం నుంచి దాదాపు లక్ష టన్నుల ఇసుక మాయం చేశారు. ఉచితంగా ఇసుక అందించాలని ప్రభుత్వం నామమాత్రంగా హ్యాండ్లింగ్ ఛార్జీలు వసూలు చేసిన విషయం తెలిసిందే. దీన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది వైకాపా నేతలు తమ లారీలను పెట్టి అధికంగా ఇసుక లోడ్ చేసి తక్కువ పరిమాణానికి మాత్రమే వసూలు చేసేలా నిల్వ కేంద్రం ఇన్‌ఛార్జులతో కుమ్మక్కయ్యారు. ఒక్క కీసర నుంచే 45 టన్నుల ఇసుక లోడ్ చేసి 20 టన్నులకు మాత్రమే వసూలు చేసినట్లు రికార్డుల్లో చూపారు. దీంతో నిల్వ కేంద్రంలో భారీ వ్యత్యాసం వచ్చింది. దీనిపై గనుల శాఖ అధికారులు విచారణ జరిపారు. ఇన్‌ఛార్జిని తొలగించారు. కానీ ఇసుక నిల్వలు మాత్రం కరిగిపోయాయి. దీనికి కారణం అక్కడ తూకం వేసే వేయింగ్ బ్రిడ్జి లేకపోవడమే. ప్రస్తుతం కీసర, మాగల్లు, ఆమంచిపల్లిలో 50వేల టన్నుల లోపు మాత్రమే ఇసుక నిల్వ ఉంది. దీన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నవారికి ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లోనూ నమోదైన వారికి రెండు మూడు రోజులకు కూడా సరఫరా కావడం లేదని చెబుతున్నారు. ఇసుక నిల్వలకు మించి నమోదు కావడంతో ప్రస్తుతం నిలిపివేశారు.

యథేచ్ఛగా రవాణా...

ఒకవైపు ఉమ్మడి జిల్లాలో ఇసుక కొరత ఉండగా... ఎన్టీఆర్ జిల్లా నుంచి ఇసుక హైదరాబాద్‌కు యథేచ్ఛగా రవాణా అవుతోంది. వైకాపా ప్రభుత్వంలో పెద్దల నుంచి ఇసుక కాంట్రాక్టు పొందిన నందిగామ నియోజకవర్గానికి చెందిన ఓ నాయకుడు ప్రస్తుతం ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడి హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నారు. ప్రభుత్వం ఎవరికీ ... రవాణాకు ఆటంకం లేకుండా పోయింది. గతంలో ఓ వైకాపా నేత అనుచరుడిగా పెద్దల ఆశీస్సులతో కాంట్రాక్టు ... జేపీ వెంచర్స్ మీద ఉన్నా ఆ నాయకుడే తవ్వకాలు జరిపించారు. ఎన్నికల ముందు వైకాపా నేత తెదేపాలో చేరిపోయారు. ప్రస్తుతం కంచికచర్ల నాయకుడు మాత్రం గత సంబంధాలతో ఇసుక తవ్వకాలు జరుపుతూనే ఉన్నారు. తనకు సొంతంగా ఉన్న వాహనాలతో హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నారు. విజయవాడలో ఇళ్ల నిర్మాణం చేసే కుటుంబసభ్యులకు మాత్రం ఇసుక లభ్యం కావడం లేదు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కరవైందని వాపోతున్నారు.

రేవుల గుర్తింపు..!

ఎన్టీఆర్ జిల్లాలో రేవుల గుర్తింపు ప్రక్రియ దాదాపు పూర్తయింది. 15 రేవుల నుంచి ఈ నెల 16 తర్వాత తవ్వకాలు ప్రారంభిస్తామని గనుల శాఖ అధికారులు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారికి వెంటనే ఉచితంగా ఇసుక అందిస్తారు. హ్యాండ్లింగ్, రవాణా ఛార్జీలు మాత్రం వసూలు చేస్తారు. కృష్ణా జిల్లాలో రేవుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించారు. గతంలోలా కృష్ణా జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా కృష్ణా నదిలో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు జరిపారు. పర్యావరణ అనుమతులు సీఎఫ్‌ఈ, సీఎఫ్‌ఓలు లేకుండానే ఇష్టానుసారం తవ్వకాలు జరిపారు. దీనిని నాడు స్వయంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ... గమనార్హం. ప్రస్తుతం రేవులు గుర్తించి పర్యావరణ అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిలో పోనూరు, తోట్లవల్లూరు, రొయ్యూరు ప్రాంతాల్లో, మచిలీపట్నం మండలంలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. ట్రాక్టర్ల నుంచి లారీలకు ఎదిలీ చేసి అక్రమంగా తరలిస్తున్నారు. అధికారులు అడ్డుకుంటే ఉచిత ఇసుక అంటూ సమాధానం ఇస్తున్నారు. జిల్లాలో మాత్రం ఇసుక లభ్యం కావడం లేదు. విజయవాడలో ట్రాక్టర్ ఇసుక ధర రూ. 6వేల నుంచి రూ. 7వేల వరకు పలుకుతోందని భవన నిర్మాణదారులు చెబుతున్నారు. ఇప్పుడిప్పుడే నిర్మాణ రంగం జోరు అందుకుంటున్న తరుణంలో ఇసుక కొరతను నివారించాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



మూలా నక్షత్రం సందర్భంగా బుధవారం దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వచ్చిన సీఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ సృజన

చిన్న పరిశ్రమలకు పారదర్శకంగా అనుమతులు

ఈనాడు, అమరావతి: చిన్న పరిశ్రమలకు అనుమతులను పారదర్శకంగా అందిస్తామని ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు పేర్కొన్నారు. క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం అందించే 90 శాతం గ్రాంటును వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని క్లస్టర్ల డైరెక్టర్లతో విజయవాడ ముత్యాలంపాడులోని ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా చిన్న పరిశ్రమలను బలోపేతం చేస్తాం. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని సాధించడంలో ఎంఎస్ఎంఈల పాత్ర కీలకం. క్లస్టర్ గ్రూప్ సభ్యులు తమ ఉత్పత్తులను త్వరగా ప్రారంభించాలి. చిన్న పరిశ్రమలకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలపై అవగాహన కల్పిస్తామని" పేర్కొన్నారు. కార్పొరేషన్ సీఈవోగా నందిని సలారియా బాధ్యతలు చేపట్టారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర
ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 525 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

వైద్య కళాశాల మారబోమని పత్రం సమర్పించాల్సిందే

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ప్రస్తుత విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో రెండో విడత కౌన్సెలింగ్ వరకు కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీట్లు పొందిన విద్యార్థులు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో 'రిటైన్' దరఖాస్తు ఇవ్వాలని వర్సిటీ అధికారులు తెలిపారు. బుధవారం(9వ తేదీ) రాత్రి 9 గంటల నుంచి 13వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా అన్ని కళాశాలల విద్యార్థులు తాము అదే కళాశాలలో సీటు ఉంచుకుంటామని, మారబోమని పత్రాన్ని పంపాలని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ లాగిన్ ఐడీలో ఆయా వివరాలు పొందుపర్చాలని తెలిపారు.

'ఫ్రీ ఎగ్జిట్' అవకాశం..

రాష్ట్రంలోని ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ మొదటి, రెండో విడత కౌన్సెలింగుల్లో యాజమాన్య కోటా కింద ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా 'ఫ్రీ ఎగ్జిట్' ఆప్షన్ ఇచ్చుకొనే అవకాశం అధికారులు కల్పించారు. అఖిల భారత కోటా, ఇతర రాష్ట్రాలకు వెళ్లే విద్యార్థులు తమ సీటు వదులుకొనే అవకాశాన్ని విశ్వవిద్యాలయం కల్పించింది. ఒకవేళ వదులుకుంటే విద్యార్థులు ఆయా వైద్య కళాశాలల్లో రిపోర్టు చేయాలని, ఆయా వైద్య కళాశాలలు అదే రోజు మధ్యాహ్నం 4 గంటల్లోగా విశ్వవిద్యాలయానికి నివేదిక పంపాలని అధికారులు తెలిపారు.

జ్యోత్స్నకు ఘన నివాళులు




జ్యోత్స్న పార్థివదేహం వద్ద అంజలి ఘటిస్తున్న జస్టిస్ ఎ.వి.శేషసాయి తదితరులు



సీపీఎం నేతలు వి.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, బాబూరావు తదితరులు..

విజయవాడ నేరవార్తలు, సీతారాంపురం, న్యూస్‌టుడే : ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు, ఆలిండియా లాయర్స్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి, సామాజిక కార్యకర్త గుళ్లపల్లి జ్యోత్స్న(55)కు న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. రాజస్థాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందిన విషయం తెలిసిందే. జ్యోత్స్న పార్థివదేహాన్ని బుధవారం ఉదయం విమానంలో నగరానికి తీసుకువచ్చారు. సీతారాంపురంలోని స్వగృహం వద్ద ప్రజలు, బంధుమిత్రులు సందర్శనార్థం ఉంచారు. ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎ.వి.శేషసాయి, ఏపీ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ద్వారకానాథరెడ్డి, బార్ కౌన్సిల్ పూర్వ ఛైర్మన్ గంటా రామారావుతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి బార్ కౌన్సిల్ సభ్యులు సుదర్శనరావు, ముప్పాళ్ల సుబ్బారావు, ఎస్.మల్లేశ్వరరావు, కృష్ణారెడ్డి న్యాయవాదులు తరలివచ్చి ఆమె పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. సుంకర రాజేంద్రప్రసాద్‌ను, ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామమోహనరావు, ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జాతీయ ఉపాధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లూరి మాధవరావు, ఏపీ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.చిదంబరం, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ అధ్యక్షుడు, బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని అజయ్‌కుమార్, సీనియర్ న్యాయవాది ఎ.బి.రాజేంద్రప్రసాద్, వివిధ రాజకీయ పార్టీల లీగల్ సెల్ న్యాయవాదులు జ్యోత్స్నకు ఘనంగా నివాళులర్పించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పూర్వ కార్యదర్శి పి.మధు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సి.హెచ్.బాబూరావు, బి.తులసీదాస్, మంతెన సీతారామ్, డి.రమాదేవి, కె.సుబ్బరావమ్మ అంజలి ఘటించారు.

క్రీడాకారుల భవిష్యత్తే శాప్‌నకు ముఖ్యం



ఎండీ గిరీషాతో మాట్లాడుతున్న ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే రవికుమార్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడాకారుల భవిష్యత్తే రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్)కు ముఖ్యమని ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. రాజకీయ ప్రమేయాల కారణంగా క్రీడాకారులు నష్టపోకుండా శాప్ చర్యలు చేపట్టిందని, అందుకు ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని శాప్ కార్యాలయంలో ఎండీ పీఎస్ గిరీషా బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. గిరీషా క్రీడా యాప్ డిజైన్, పనితీరును ఛైర్మన్‌కు వివరించారు. సంఘాలు, క్రీడాకారులు, శిక్షకులు, పతకాలు, ధ్రువపత్రాల జారీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం రవినాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో శాప్ ఆస్తుల వివరాలు ఆన్‌లైన్‌లోనే పొందుపరుస్తున్నామని తెలిపారు. క్రీడాకారుల నమోదు నుంచి పతకాలు, ధ్రువపత్రాలు, ప్రోత్సాహకాల వరకు ఆధార్ ఆధారంగా యాప్‌లో పరిశీలించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గిరిజన క్రీడాధికారి ఎస్వీ రమణ, ఈఈ సిద్ధయ్య, క్రీడాధికారులు మహేష్, కోటేశ్వరరావు, సురేంద్ర, ఐటీ ఇంజినీర్ కిషోర్, సూపరింటెండెంట్లు మల్లీశ్వరి, వేణు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తమ జిల్లాలోని క్రీడాకారిణి సమస్యను శాప్ ఛైర్మన్‌కు వివరించగా.. ఆయన వెంటనే ఎండీ దృష్టికి తీసుకెళ్లారు.



పోలీసుల తీరుపై భక్తుల ఆగ్రహం



మెలి తిప్పడంతో చిన్నారి చెవి ఇలా

చిట్టినగర్, న్యూస్‌టుడే : దేవీ శరన్నవరాత్రులలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన వారితో పోలీసులు అనుచితంగా ప్రవర్తిస్తున్నారంటూ భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకునే సమయంలో బంగారువాకిలి వద్ద మహిళా ఎస్సై అనుచితంగా వ్యవహరించడంతో పాటు ఓ చిన్నారి చెవిని మెలితిప్పడం, పిల్లల్ని ఇష్టానుసారంగా లాగేయడం, దుర్భాషలాడటం, చెయ్యి చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఆక్షేపిస్తున్నారు. మగ పోలీసులు సహకరిస్తున్నారని మహిళా ఎస్సైలు తీరు చాలా దారుణంగా ఉందని గగ్గోలు పెడుతున్నారు. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి అమ్మ సన్నిధికి వస్తే దర్శనం కూడా చేసుకోలేని విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా మహిళా ఎస్సైల తీరుపై మండిపడుతున్నారు. బుధవారం ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, హోంమంత్రి అనిత దర్శనానికి వస్తే క్యూలైన్లు నిలిపేశారన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పోలీసుల తీరు మార్చుకునే విధంగా, భక్తులకు ఇబ్బంది కలిగించకుండా తగు చర్యలు చేపట్టాలని భక్తులు వేడుకుంటున్నారు.

విజయవాడ-శ్రీకాకుళం రోడ్ ప్రత్యేక రైలు



విజయవాడ(రైల్వేస్టేషన్) : దసరా రద్దీ దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ- శ్రీకాకుళం రోడ్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంబరు 07215 ప్రత్యేక రైలు ఈ నెల 10, 11, 12, 14, 15, 16, 17 తేదీల్లో విజయవాడలో రాత్రి 8 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.30కి శ్రీకాకుళం రోడ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు నంబరు 07216 ఈ నెల 10, 11, 12, 13, 15, 16, 17, 18 తేదీల్లో శ్రీకాకుళం రోడ్‌లో ఉదయం 6.30కి బయలుదేరి సాయంత్రం 4 గంటలకు విజయవాడ చేరుతుంది. ఈ బండి ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, ద్వారపూడి, అనపర్తి, సామర్లకోట, అన్నవరం, తుని, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు స్టేషన్లలో ఆగుతుంది.

కిడ్నీ బాధితుడి మృతి



ఆదినారాయణ (పాత చిత్రం)

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: రెండేళ్లుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ఎ.కొండూరు తండాకు చెందిన భూక్యా ఆదినారాయణ(37) బుధవారం మృతి చెందాడు. గత వారం రోజుల నుంచి వ్యాధి తీవ్రతతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతడికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు. ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు, సీపీఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు జె.వెంకటేశ్వరరావు, కుమార్‌నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా కుమ్మరికుంట్ల తండాలో గుగులోతు చిన్న కూడా ఇదే వ్యాధితో మంగళవారం మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థికసాయం అందించారు. తెదేపా నాయకులు కృష్ణారెడ్డి, మునియ్య, రమేష్‌రెడ్డి ఆయన వెంట ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తిరువూరు: 85005 44088 మైలవరం: 80085 74705

✦ కొండపల్లి వైభవ్‌నగర్ జాతీయ రహదారిలో డ్రెయిన్ నిర్మాణం మధ్యలోనే నిలిపేయడంతో వర్షపు నీరు ఆగిపోయి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు మేమున్నాం...మీకు తోడుగా తెలిపిన సమస్యపై అధికారులు దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. జాతీయరహదారి గుత్తేదారు సిబ్బంది బుధవారం పనులు ప్రారంభించారు. – న్యూస్‌టుడే, కొండపల్లి

స్పందనకు వందనం

రాయితీపై టమాటాల విక్రయాలు

మైలవరం: టమాట ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం రాయితీపై సరఫరా చేసిన టమాటాల విక్రయాలను బుధవారం స్థానిక రైతుబజారులో ప్రారంభించారు. కిలో రూ.50కు చొప్పున వినియోగదారులకు అందిస్తున్నట్లు ఈవో చిట్టిబాబు పేర్కొన్నారు. తొలి రోజు 1,200 కిలోల వరకు టమాటాలను దిగుమతి చేశామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తిరువూరు
• తిరువూరు • మైలవరం

మధిర శాఖ కాల్వకు 1,034 క్యూసెక్కుల సాగర్‌జలాలు

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు బుధవారం కల్లూరు మండలం కప్పల బంధం నియంత్రిక వద్ద 1,034 క్యూసెక్కుల సాగర్‌జలాలు విడుదల చేశారు. గంపలగూడెం మండల సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 371 క్యూసెక్కులు చేరాయి. గంపలగూడెం, పెనుగొలను సెక్షన్ల పరిధిలో మేజర్ల వారీగా గంపలగూడెం 30, ఊటుకూరు 40, పెదకొమిర 25, మదిర 35, నిదానపురం 70 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నట్లు ఏఈ మహేష్ తెలిపారు. మరోవైపు కాల్వలకు విడుదలైన సాగర్‌జలాలతో ఆయకట్టులోని వరి, పత్తి, మిరప పంటలకు నీటి తడులు అందించడంలో అన్నదాతలు నిమగ్నమయ్యారు.

జ్యోత్స్న మరణం తీరని లోటు

తిరువూరు, న్యూస్‌టుడే: రాజస్థాన్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో తరుణీ తరంగాల సంస్థ వ్యవస్థాపకురాలు, అమరావతి బాలోత్సవం కార్యదర్శి సుంకర జ్యోత్స్న దుర్మరణం చెందడంతో అత్యంత బాధకరమని, తీరని లోటని తిరువూరు బాలోత్సవ్ కమిటీ సభ్యులు అన్నారు. స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పి.రామకృష్ణ, పి.శ్రీనివాసరావు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎ.ఐ.వి. వెంకటేశ్వరరావు, పాపారావు, ఉమ, ప్రకాశరావు, సురేష్ పాల్గొన్నారు.


జ్యోత్స్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బాలోత్సవ్ కమిటీ సభ్యులు

స్వర్గపురి వాహనం కొనుగోలుకు రూ.లక్ష విరాళం

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక పోతుల చెరువు వద్ద తిరువూరు పూర్వ విద్యార్థుల సంఘం(తోసా)ఆధ్వర్యంలో దాతల సౌజన్యంతో నిర్మించిన స్వర్గపురికి భౌతికకాయాలు తరలించేందుకు అవసరమైన వాహనం కొనుగోలు చేయడానికి పట్టణానికి చెందిన జంగాల సత్యనారాయణ జ్ఞాపకార్థం భార్య బేబీ సరోజిని, కుమారుడు మురళీకృష్ణ బుధవారం రూ.లక్ష విరాళం అందజేశారు. దాతలను తోసా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


తోసా సభ్యులకు నగదు అందజేస్తున్న దాత బేబీ సరోజిని

మరోసారి కంటనీరే

■ పనిచేయని మోటార్లతో రైతుల అవస్థలు
■ పంటలు ఎండుతున్నాయంటూ ఆవేదన వ్యక్తంచేస్తూ..

ఇబ్రహీంపట్నంగ్రామీణం, న్యూస్‌టుడే

నాడు వరద నేడు వర్షాభావ పరిస్థితులతో రైతులు మరోసారి కంటనీరు పెడుతున్నారు. కొటికలపూడి శ్రీ రామచంద్ర ఎత్తిపోతల ఆయకట్టుదారుల పరిస్థితి అధ్వానంగా మారింది. ఎత్తిపోతలకు చెందిన మోటార్ల విద్యుత్తు ప్యానల్స్ వరద ముంపునకు గురికావడంతో పథకం పడకేసింది. వరద ముంపునకు గురైన పొలాలను తిరిగి సాగుచేసి వరి, విత్తిన అపరాలు, మొక్కజొన్న పంటలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటూ కర్షకులు అవస్థలు పడుతున్నారు. దాదాపు 15 ఏళ్ల కిందట రైతాంగం విజ్ఞప్తి మేరకు తెదేపా ఏపీ ఐడీసీ ఆధ్వర్యంలో ఏనుగుగడ్డ వాగుపై ఎత్తిపోతలను నిర్మించి ఆయకట్టుదారుల కమిటీకి అప్పగించారు. ఆనాటి నుంచి వారి పర్యవేక్షణలో మూడు వందల ఎకరాల్లో ఏటా రెండు పంటలు సాగు చేస్తున్నారు. రైతులు ఆవేదన వారి మాటల్లో....


మరమ్మతులకు గురైన ఎత్తిపోతల మోటార్లు, విద్యుత్తు ప్యానల్

రూ.12 లక్షల ఖర్చు కానుంది
– వెంకట్రావు, ఎత్తిపోతల పర్యవేక్షకుడు

ఎత్తిపోతలకు సంబంధించిన నాలుగు మోటార్లతో పాటు విద్యుత్తు ప్యానల్ మూడు రోజులు వరద నీటిలోనే ఉండడంతో పూర్తి స్థాయిలో మరమ్మతులకు గురయ్యాయి. ఎత్తిపోతల పూర్తి స్థాయిలో బాగు చేయించాలంటే దాదాపు రూ.12 లక్షలు ఖర్చు కానుంది. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలి.

తీవ్రంగా నష్టపోయాం – మల్లిఖార్జునరావు, రైతు

ఇటీవల వచ్చిన వరదలకు ఆయకట్టులో సాగుచేసి పంటలన్నీ నీట మునిగి తీవ్రంగా నష్టపోయాం. వరద ముంపు తగ్గిన తరువాత మేటలు వేసిన పొలాలను సాగుకు అనుకూలంగా తయారుచేసి అపరాలు, వరితో పాటు మొక్కజొన్న సాగు చేశాం. పంటలు మొలక దశకు వచ్చిన తరువాత వానలు కురవకపోవడం..ఎత్తిపోతల మోటార్లు పనిచేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి.

ప్రభుత్వమే ఆదుకోవాలి
– నాగరాజు, సర్పంచి

ఆయిల్ ఇంజిన్ల ద్వారా సాగునీటి కోసం చేస్తున్న ప్రయత్నాలు ఆర్థిక భారంతో పాటు ఆయకట్టు చివరి పొలాలకు నీరందని పరిస్థితి ఎదురవుతోంది. సాగు ఖర్చుకు భరించలేకపోతున్నాం. మరోసారి పంట నష్టపోకుండా ప్రభుత్వం ఆదుకోవాలి.

నివేదికలు పంపాం
– రత్నరాజు, డీఈఈ, ఏపీ ఐడీసీ

ఎత్తిపోతలకు సంబంధించిన నష్టం వివరాలు, మోటార్ల రిపేర్లకు అవసరమైన నిధులు తదితరాల అంచనాలను ప్రభుత్వానికి నివేదించాం. నిధులు మంజూరు చేస్తే వెంటనే పనులు ప్రారంభిస్తాం.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ముచ్చినపల్లి విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలోని మద్దులపర్వ, ముచ్చినపల్లి, శ్రీరాంపురం, కూనపరాజుపర్వ గ్రామాల్లో గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మరమ్మతుల నేపథ్యంలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కిరణ్ తెలిపారు. గ్రామస్థులు సహకరించాలని కోరారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

ఎ.కొండూరు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి.హరిప్రియ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ఎ.కొండూరు: ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెంలో సమీపంలో నిర్మించనున్న కామేశ్వరి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఆయనతో పాటు స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రాత పుస్తకాల పంపిణీ

మైలవరం: దేవీ నవరాత్రుల్లో భాగంగా మూలా నక్షత్ర పూజలను పురస్కరించుకుని తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు లంకా లితీష్ విరాళంతో స్థానిక తారకరామానగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద పేదపిల్ల విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

మద్యం దుకాణాలకు 619 దరఖాస్తులు

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 16 మద్యం దుకాణాలకు బుధవారం సాయంత్రం వరకు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో 619 దరఖాస్తులు అందినట్లు సీఐ వీరవెంకట సత్యనారాయణ వర్మ, ఎస్సై వెంకటకుమార్ తెలిపారు. ప్రభుత్వం దరఖాస్తు గడువు శుక్రవారం వరకు పొడిగించినందున అప్పటిదాకా దరఖాస్తులు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.


మైలవరం : దరఖాస్తుదారులకు టోకెన్ అందజేస్తున్న సీఐ జె.శ్రీనివాస్

మైలవరంలో 300

మైలవరం, న్యూస్‌టుడే: ఎక్సైజ్ మైలవరం సర్కిల్ పరిధిలోని 10 మద్యం దుకాణాలకు బుధవారానికి మొత్తం 300 దరఖాస్తులు అందాయని ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 11వ తేదీ వరకు పొడిగించినందున దరఖాస్తులు సమర్పించుకోవచ్చని సూచించారు. ఈ నెల 14వ తేదీ ఇబ్రహీంపట్నంలోని సర్వ కన్వెన్షన్‌లో టెండర్ల లాటరీ తీస్తారని పేర్కొన్నారు.

శిక్షణ తరగతులు ప్రారంభం

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పంచాయతీ ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు బుధవారం మండల పరిషత్తు కార్యాలయంలో రెండు రోజులు పాటు నిర్వహించే శిక్షణ తరగతులను ఎంపీడీవో రమణ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సాధారణ పరిపాలన, పారిశుధ్ధ్యం, వీధి లైట్ల నిర్వహణ, ఆర్థిక నిర్వహణ విషయాలు గురించి ఎంపీడీవో అవగాహన కల్పించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దయానంద్, పంచాయతీ కార్యదర్శులు రామారావు, భాస్కర్, వెంకటేశ్వర్లు, పణీశ్రీ, లక్ష్మీనారాయణ, రాజేష్, యువరాజ్, సాయి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టి.కె.వి.రమణ

గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకం

తిరువూరు, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధిలో ఉప సర్పంచులు, వార్డు సభ్యులు కీలకమని మండలాభివృద్ధి అధికారిని గద్దల భారతి, ఎంపీడీవో పీసీవీ.నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సదరు ప్రజాప్రతినిధులకు రెండు రోజులపాటు నిర్వహించే శిక్షణ తరగతులను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పర్యవేక్షించాలని, తమను ఎన్నుకున్న ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయాలని సూచించారు. రహదారులు, వీధి దీపాలు, మురుగు నీరు పారుదల కాల్వ సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. గుర్తించిన సమస్యలను గ్రామ పంచాయతీ సమావేశాల్లో సర్పంచులు, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించి, వారి బాధ్యతలను వివరించారు.


సూచనలిస్తున్న ఎంపీడీవో నాగేశ్వరరావు, పక్కన ఎంపీడీవో భారతి

అన్ని వర్గాలకు సీపీఎం అండ

మైలవరం, న్యూస్‌టుడే: సమాజంలో పేదల నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల వరకు సీపీఎం అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డీవీ కృష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకునే వారే నిజమైన కమ్యూనిస్టులన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలతో సంబంధం లేకుండా మానవ సంబంధాలకు ప్రయత్నిస్తున్నామన్నారు. అనంతరం మండల కార్యదర్శిగా చాట్ల సుధాకర్‌ను, సభ్యులుగా వజ్రాల వెంకటరెడ్డి, రావూరి రమేష్, ఇసాక్, సుబ్బారావు, రామారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పీవీ ఆంజనేయులు, నాయకులు ఎన్‌సీహెచ్ శ్రీనివాస్, దేవేంద్ర, సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీవీ కృష్ణ

డంపింగ్ కేంద్రంలో మార్గాలు

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక పంచాయతీలో తీవ్ర సమస్యగా ఉన్న చెత్త తరలింపుపై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. పూరగుట్ట సమీపంలో డంపింగ్ కేంద్రం ఉన్నా.. చెత్తంతా ప్రధాన రహదారిపైనే వేయడంతో పలుతంగా దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రహదారికి దూరంగా చెత్తను పారబోసేందుకు వీలుగా ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్యదర్శి రఫి తెలిపారు. అందులో భాగంగా చెత్తను వాగు జాలుకు తరలించేందుకు గ్రావెల్‌తో మార్గం ఏర్పాటు చేస్తున్నామన్నారు.


పూరగుట్ట సమీపంలో ఏర్పాటు చేసిన రోడ్డు

సిద్ధమైన ఈ పంట నమోదు జాబితాలు

ముష్టికుంట్ల, కొమ్మిరెడ్డిపల్లి (తిరువూరు), న్యూస్‌టుడే: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలకు సంబంధించి ఈ-పంట నమోదు జాబితాలను గురువారం నుంచి 16వ తేదీ వరకు రైతు సేవా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కోసం అందుబాటులో ఉంచుతామని మండల వ్యవసాయాధికారిణి పిట్టల పద్మ తెలిపారు. మండలంలోని ముష్టికుంట్ల, కొమ్మిరెడ్డిపల్లిలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె రైతులతో కలిసి పత్తి పంటలను పరిశీలించారు. ప్రస్తుత వాతావరణంలో తెగుళ్లు, పురుగుల, వాటి నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలను ఆమె వివరించారు. మండల పరిధిలో ఈ ఏడాది 8,406 మంది రైతులు 22,755 ఎకరాల్లో ఆహార, వాణిజ్య పంటలు సాగు చేయగా ఈ పంట నమోదు కూడా నూరుశాతం పూర్తయిందన్నారు. ఈ-కేవైసీ నమోదు కూడా లక్ష్యం మేరకు చేస్తామన్నారు. కర్షకులు ఆర్‌ఎస్‌కేల్లో ఉన్న ఈ పంట నమోదు జాబితాలను పరిశీలించి ఏమైనా తేడాలు ఉంటే వెంటనే తమ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. తప్పులు ఉంటే సరిచేసి తుది జాబితాలను ఈ నెల 18న వెల్లడిస్తామన్నారు. తదుపరి ఎటువంటి అభ్యంతరాలు స్వీకరించరని స్పష్టం చేశారు.


కొమ్మిరెడ్డిపల్లిలో రైతులతో కలిసి పత్తి పంట పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు


కొండపల్లి : బొడ్డురాయి సెంటర్‌లో సరస్వతిదేవిగా


గంపలగూడెం : వినగడప ఆశ్రమంలో..


విస్సన్నపేట : పుత్రేల మారెమ్మ గుడిలో..


ఇబ్రహీంపట్నం గ్రామీణం కొటికలపూడిలో..


ఎన్టీటీపీఎస్ అభయసాయి మందిరంలో..


జి.కొండూరు బీసీ కాలనీలో..


తిరువూరు కనకదుర్గ ఆలయంలో అర్ధనారీశ్వరిగా


గొల్లపూడి : రాయనపాడులో భక్తుల పూజలు


తోటమూలలో దీపాలతో..

హంస వాహినీ.. సరస్వతీ రూపిణి

దేవీ శరన్నవరాత్రోత్సవాలను తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి పుట్టినరోజైన మూలా నక్షత్రం పురస్కరించుకొని బుధవారం జగన్మాత ప్రతిమలను సరస్వతీ దేవిగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుంకుమ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చిన్నారులు, యువతులు, విద్యార్థులు అమ్మను భక్తితో కొలిచారు.
– న్యూస్‌టుడే బృందం


ఎ.కొండూరు : చీమలపాడులో ఎమ్మెల్యే కొలికపూడి పూజలు


తిరువూరు పోలీసుస్టేషన్‌లో..


రెడ్డిగూడెం : నాగులూరులో..

ఆలయ నిర్వహణ కమిటీ ఏర్పాటు

ఊటుకూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: స్థానిక కోదండ రామాలయంలో నిర్వహణ కమిటీ సభ్యులుగా పి.సర్వేశ్వరరావు, జె.కృష్ణ, సీహెచ్. శ్రీనివాసరావు, జి.కిషోర్, తమ్మిశెట్టి నాగరాజు, జె.వెంకటేశ్వరరావు, తోటపల్లి నాగరాజు, జె.నరసింహారావు, ఎం.శ్రీనివాసరావు, సీహెచ్.చిట్టెమ్మ, ఎం.నాగేంద్రరావు బుధవారం రాత్రి బాధ్యతలు తీసుకున్నారు. తెదేపా, జనసేన మండల నాయకులు సీహెచ్.రాజేశ్వరరావు, ఆర్.వీరారెడ్డి, డి.వి. కృష్ణారావు, బి.నారాయణ, జె.చెంచురెడ్డి, సీహెచ్.సత్యనారాయణ తదితరులు సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

సత్యమ్మతల్లి సేవలో నందమూరి కుటుంబ సభ్యులు

నందిగామ గ్రామీణం: అంబారుపేట సత్యమ్మతల్లిని బుధవారం తెదేపా నాయకుడు దివంగత నందమూరి హరికృష్ణ సతీమణి, ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. మూలానక్షత్రాన్ని పురస్కరించుకుని సరస్వతీదేవి అలంకరణలోని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తూ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. వారిని దేవాలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ మంచాల మాధవ్, ఈవో హరిగోపీనాథ్, సభ్యులు స్వాగతించి అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించారు.

దాడికి పాల్పడిన వారిపై కేసు

మేడూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని మేడూరు సమీప పొలంలో పనిచేసుకుంటున్న తనపై దాడి చేశారని యద్దనపూడి గోపాలకృష్ణ బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన బరిగెల వాసు, నాగేశ్వరరావు, వేణు, భీమేశ్వరరావు, గాజుల అంజయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.శ్రీను తెలిపారు. నిందితులు ఇనుప రాడ్లు, కర్రలతో తనపై దాడికి పాల్పడ్డారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. గోపాలకృష్ణను చికిత్స నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.

విచారణ వాయిదా

మైలవరం, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ మైలవరంలో అవకతవకలు జరిగాయంటూ వార్డు సభ్యుడు చేసిన ఫిర్యాదుపై డీఎల్పీవో విచారణ మళ్లీ వాయిదా పడింది. బుధవారం ఫిర్యాదుదారుడితో పాటు, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు, అధికారులు రికార్డులతో సిద్ధంగా ఉండాలని విజయవాడ డీఎల్పీవో నోటీసులు జారీ చేసి, చివరి నిమిషంలో రద్దు చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే..గడిచిన మూడేళ్లలో పంచాయతీలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, వాటిపై విచారించాలంటూ స్థానిక పంచాయతీ 12వ వార్డు సభ్యుడు ముద్దర నాగచిట్టిబాబు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జులై 21న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దానిపై కలెక్టర్ ఆదేశాల మేరకు ఈవో ఆర్‌డీ విచారించి ఆగస్టులో నివేదిక ఇచ్చారు. దానిపై తుది విచారణ చేయాలన్న జిల్లా పంచాయతీ అధికారి సూచనల మేరకు డీఎల్‌పీవోను విచారణ అధికారిగా నియమించగా..బుధవారం పంచాయతీ కార్యాలయానికి వస్తామని నోటీసులు ఇచ్చారు. కానీ విచారణ వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ అధికారులకు సమాచారం పంపారు. గతంలోనూ తన ఫిర్యాదులపై ఇలాగే వాయిదాలు వేస్తూ వచ్చారని ఫిర్యాదుదారుడు చిట్టిబాబు పేర్కొన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రఫిని సంప్రదించగా, బుధవారం విచారణ ఉందని చెప్పారని, కానీ అనివార్య కారణాలతో రావడంలేదని డీఎల్పీవో నుంచి ఉదయమే సమాచారం రాగా, అందరికీ తెలియజేశామన్నారు.

విజయవాడ తూర్పు

? మాచవరం శ్రీలంక కాలనీలో తాగునీటి పైపు లీకేజీ అవుతోందని స్థానిక నివాసి రాజాజీ ఏఈ నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మరమ్మతులు చేయించారు.
? 9వ డివిజన్ పటమట లంక 'ఈనాడు' పక్క వీధిలో 9-59/140 విద్యుత్ స్తంభానికి ఉన్న దీపం వెలగడంలేదని స్థానిక నివాసి సత్యనారాయణ ఏఈ నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.
? కరెన్సీనగర్ డీవీ రావు వీధిలో కాలువలో పూడిక తీయట్లేదని, బ్లీచింగ్ చల్లడం లేదని స్థానికుడు రాహుల్ శానిటరీ అధికారి ఆంథోనీ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పూడికలు తీయించారు.

- న్యూస్‌టుడే, కరెన్సీనగర్

నారీ శక్తి ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష

భవానీపురం : ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భవానీపురం పున్నమి ఘాట్ వద్ద నారీ ఉత్సవం కార్యక్రమ ఏర్పాట్లపై హోం మంత్రి అనిత, అధికారులు దుర్గాఘాట్ వద్ద సమావేశ మందిరంలో బుధవారం సమీక్షించారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

పోలీస్ కార్యాలయ పరిపాలనాధికారుల బదిలీ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పోలీస్ కార్యాలయాలు, పోలీస్ కమిషనర్ కార్యాలయాల పరిపాలనాధికారులను (ఏవో) బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయ ఏవో టి.రంగారావును మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్ కార్యాలయానికి బదిలీ చేశారు. కృష్ణాజిల్లా ఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.వి.వి.ఎస్.ఎన్.మూర్తిని కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయానికి పంపారు.

ఆలపాటిని గెలిపించుకుందాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె, పక్కన నాగేశ్వరరావు, వాసు, ఎంపీ శివనాథ్, అభ్యర్థి రాజేంద్రప్రసాద్, అనురాధ

పటమట, న్యూస్‌టుడే: కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు అఖండ విజయం చేకూరుద్దామని, ఆ దిశగా తెదేపా శ్రేణులు పని చేయాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి అశోక్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులకు ఆలపాటి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. చాలా మంది ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేసుకోవట్లేదని, ఆ బాధ్యత కూటమి శ్రేణులు తీసుకోవాలని సూచించారు. ఆలపాటి చేసిన త్యాగానికి గుర్తుగా అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని శ్రేణులను కోరారు. ఆలపాటి మాట్లాడుతూ... పదవులు లేకపోయినా.. పార్టీయే తమదని భావించి వెన్నుదన్నుగా నిలుస్తున్న శ్రేణులంతా తన గెలుపునకు కృషి చేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ, జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, భాజపా నేత పోతంశెట్టి నాగేశ్వరరావు, గద్దె క్రాంతి కుమార్, కార్పొరేటర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడో ?

అలంకారప్రాయంగా సిగ్నళ్లు
పట్టించుకోని అధికారులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నగరానికి రోజూ వేలాదిగా రాకపోకలు సాగిస్తుంటారు. దీని వల్ల నిత్యం రహదారులు వాహనాలతో కిక్కిరిసిపోతుంటాయి. ముఖ్యంగా మొగల్రాజపురంలోని సిద్ధార్థ సర్కిల్, జమ్మిచెట్టు కూడళ్ల ట్రాఫిక్‌తో సమస్యాత్మకంగా మరాయి. ఇక్కడ వర్తక, వాణిజ్య, విద్యా సంస్థలు, కాలనీలు, అపార్టుమెంట్లు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. రోజులుగా సిగ్నళ్లు పనిచేయకున్నా.. ట్రాఫిక్ అధికారులు పట్టించుకోవడం లేదు. కనీసం ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులను నియమించకపోవడంతో నగర వాసులకు ఇక్కట్లు తప్పడం లేదు. తరచూ ఈ సమస్య వెంటాడుతుండడంతో రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది.

దూసుకొస్తున్న వాహనాలు

సిద్ధార్థ కూడలిలో పీబీ సిద్ధార్థ కళాశాల, వ్యాపార సంస్థలు ఉన్నాయి. ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. సున్నపుబట్టీల సెంటర్, మదర్‌థెరెస్సా కూడలి, జమ్మిచెట్టు సెంటర్(ఐదో నంబరు రూట్) రోడ్డు కలిసే ఈ ప్రాంతంలో నాలుగు వైపులా నుంచి వాహనాలు వస్తుంటారు. తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఒక్కసారిగా దూసుకొస్తుండడంతో కొన్ని సార్లు అదుపుతప్పి ద్విచక్ర వాహనచోదకులు పరస్పరం ఢీకొంటున్నారు. ఈ క్రమంలో పలువురు గాయాలపాలవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడా ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయడం లేదు. రక్షణ సిబ్బంది లేరు. ఉదయం, సాయంత్రం సమయాల్లో కూడలి వద్ద ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపిస్తోంది.

రోడ్డు దాటాలంటే హడలే..

జమ్మిచెట్టు కూడలి అంటే భయమేస్తోంది. పీవీపీమాల్ రోడ్డు, కరెంట్ బావి, మధుచౌక్, సిద్ధార్థ సర్కిల్ ఇలా నాలుగు వైపులా వెళ్లే వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. సిగ్నల్ లేకపోవడంవల్ల ఒక్కసారిగా వాహనాలు వస్తున్నాయి. తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఇక్కడ బోయపాటి శివరామకృష్ణయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ఉంది. పాఠశాల వదిలినప్పుడు రోడ్డు దాటాలంటే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల వేగాన్ని చూసి భయమేస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌కు మరమ్మతులు నిర్వహించాలని, ఈ లోగా అవసరమైన కూడళ్లలో ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.



సిద్ధార్థ సర్కిల్‌లో ఇలా..



రహదారి దాటడానికి పాదచారులు, వాహనదారుల అవస్థలు



జమ్మిచెట్టు కూడలిలో పని చేయని తీరు..

అమ్మవారికి ప్రత్యేక పూజలు



సరస్వతిదేవి అలంకారంలో...



హోమాలు చేస్తున్న భక్తులు



కుంకుమ పూజలో మహిళలు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూల నక్షత్రం సందర్భంగా బుధవారం అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. హోమాలు నిర్వహించారు. హాజరైన విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.



కరెన్సీనగర్: సాయిబాబా మందిరంలో..



కరెన్సీనగర్: మాచవరంలో దుర్గామల్లేశ్వర ఆలయంలో..



కరెన్సీనగర్: దాసాంజనేయ ఆలయంలో..



లబ్బీపేట శిర్డీ సాయి బాబా ఆలయంలో..



మొగల్రాజపురం ధనకొండపై..



మారుతీనగర్ శ్రీరామ మందిరంలో..



దర్శిపేట రాజరాజేశ్వరి అమ్మవారు



లబ్బీపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో..

సరస్వతీ నమస్తుభ్యం



అనంత్ డైమండ్స్ ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ



ఆయుధ పూజలో ప్రిన్సిపల్ విజయసారధి తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వర్క్‌షాపులో ఆయుధ, కుంకుమ పూజలు బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎం.విజయసారథి ఆధ్వర్యంలో జరిగిన పూజలో వర్క్‌షాప్‌లోని యంత్రాలకు పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. అన్ని డిపార్ట్‌మెంట్ విభాగాధిపతులు, వర్క్‌షాపు సూపరింటెండెంట్ బీబీఆర్కే ప్రసాద్, మధుసూదనరావు, వెంకటేశ్వరరావు, రాంబాబు, లచ్చిరాం, నాగార్జున, రవి జయరాం తదితరులు పాల్గొన్నారు.



లబ్బీపేటలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామికి హారతి ఇస్తున్న అర్చకులు



దర్శిపేట రాజరాజేశ్వరి ఆలయంలో సరస్వతి పూజ



14వ డివిజన్ చిన్న వంతెన సెంటర్‌లో అన్నదానం

చదువుల తల్లికి వందనం



పూజలో పాల్గొన్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో మరకత రాజరాజేశ్వరి

పటమట, న్యూస్‌టుడే: పటమట దత్త పీఠంలోని శ్రీమరకత రాజరాజేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. 100 మంది పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. అనంతరం విద్యార్థులకు అమ్మవారి దగ్గర పూజ చేసిన పుస్తకాలు, కలాలు అందజేశారు. భక్తులు చిన్నారులను గౌరీదేవిగా అలంకరించి పూజలు నిర్వహించి ప్రదక్షిణలు చేశారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. మూల నక్షత్రం కావడంతో వేలాది మంది భక్తులతో ఆలయం కిటకిటలాడింది. కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సామూహిక అక్షరాభ్యాసాలు





త్రిశక్తి పీఠంలో ...



కామేశ్వరి ఆలయంలో అక్షరాలు దిద్దుతూ..

కృష్ణలంక, న్యూస్‌టుడే: స్థానిక త్రిశక్తి పీఠంలోని కామేశ్వరి అమ్మవారిని బుధవారం శ్రీమహాసరస్వతీ దేవిగా అలంకరించారు. సరస్వతీ దేవి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనం నిమిత్తం ఉదయం నుంచి భక్తులు తరలివచ్చారు. కమిటీ సభ్యులు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసి భక్తులకు దర్శనాలు కల్పించారు. మూలా నక్షత్రం సందర్భంగా కొందరు తల్లిదండ్రులు తమ చిన్నారులతో అక్షరాభ్యాసాలు చేయించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

రాష్ట్ర ప్రజలపై దుర్గమ్మ దయ



ఎమ్మెల్యే రామ్మోహన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న వాసవీ సేవా సంఘం సభ్యులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ చల్లని చూపుతో రాష్ట్రంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. కృష్ణలంక 21వ డివిజన్ వాసవీ సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో బుధవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం సభ్యులు రామ్మోహన్‌కు జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని చెప్పారు. సంఘం అధ్యక్షుడు పెదమళ్ల గుర్నాథం, గొర్రెల నాగేశ్వరరావు, పండేటి అశోక్ కుమార్, భావనారాయణ, పి.విజయగణేష్, మట్టా సుబ్బారావు, మల్లికార్జున్, లోకేష్ గుప్తా పాల్గొన్నారు.

జాతీయ వాయుసైనిక్ శిబిరంలో ప్రతిభ



అంబర్ పంజాబీ, రూపశ్రీ లలితలను అభినందిస్తున్న ప్రిన్సిపల్ కిషోర్, జాన్సన్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: గత నెల 26 నుంచి అక్టోబరు 7వ తేదీ వరకు జరిగిన అఖిల భారత వాయుసైనిక్ శిబిరంలో ఆంధ్రా లయోల కళాశాల ఎన్‌సీసీ వాయుసైనిక్ కేడెట్లు అంబర్ పంజాబీ, రూపశ్రీ లలిత ప్రతిభ చూపారు. బెంగళూరు జాలహళ్లి ఎయిర్‌ఫోర్సు స్టేషన్‌లో నిర్వహించిన పోటీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ల నుంచి 38 మంది కేడెట్లు పాల్గొనగా... లైన్ ఏరియా బ్రీఫింగ్ విభాగంలో పంజాబీ, హెల్త్ అండ్ హైజీన్ విభాగంలో రూపశ్రీ లలిత జాతీయ స్థాయి ప్రతిభ చాటారు. ప్రతిభ కనబర్చిన ఎన్‌సీసీ కేడెట్లను బుధవారం కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి.కిషోర్, వైస్ ప్రిన్సిపల్ కిరణ్, ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ ఎ.ఎస్.రాథీ, కళాశాల ఎన్‌సీసీ అధికారి జాన్సన్ అభినందించారు.

నవ సైనిక్ శిబిరంలో..

రాజధాని దిల్లీలో జరిగిన జాతీయ ఆర్మీ నవసైనిక్ శిబిరంలో లయోల కళాశాల ఆర్మీ కేడెట్ ఖుషీ కుమారికి బంగారు పతకం వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ల నుంచి 100 మంది కేడెట్లు పాల్గొనగా.. హెల్త్ అండ్ హైజీన్ పరీక్షలో బంగారు పతకం లభించింది. కళాశాల ప్రిన్సిపల్ కిషోర్, ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి జి.సి.పాండే, ఎన్‌సీసీ ఆర్మీ అధికారి నిరంజన్ ఆమెను అభినందించారు.

చిరుద్యోగులకు చేయూత



చెక్కు అందజేస్తున్న ఆర్అండ్‌బీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నయిముల్లా, చీఫ్ ఇంజినీర్లు రామచంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, మాధవి సుకన్య

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నగరంలోని ఆర్అండ్‌బీ ప్రధాన కార్యాలయంలో పని చేస్తూ.. బుడమేరు వరద ముంపునకు గురైన చిరుద్యోగులకు ఆ శాఖ హెచ్‌ఓడీ కార్యాలయ జేఏసీ చేయూతనిచ్చింది. కార్యాలయంలో 17 మంది పనిచేస్తుండగా.. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పన మొత్తం రూ.1.70 లక్షల చెక్కును ఇంజినీర్ ఇన్ చీఫ్ కె.నయిముల్లా, చీఫ్ ఇంజినీర్లు వి.రామచంద్ర, ఎల్.శ్రీనివాసరెడ్డి, ఎస్.మాధవీసుకన్య బుధవారం బాధితులకు అందజేశారు. నయిముల్లా మాట్లాడుతూ.. తమ కార్యాలయ సిబ్బందిలో కొందరు వరద బాధితులుగా మిగిలారని తెలిపారు. వారికి మా శాఖ తరపున చిరు సహాయం చేసిన హెచ్‌ఓడీ జేఏసీకి అభినందనలు తెలియజేశారు. హెచ్‌ఓడీ జేఏసీ ఛైర్మన్ టి.మునికేశవులు, సభ్యులు జి.సుకుమార్‌రెడ్డి, ఎ.అనుపమ, టి.భారతి, టి.ఉషారాణి, మహేష్‌కుమార్, అజయ్‌కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా ఓ స్వచ్ఛంద సేవా సంస్థ

పటమట, న్యూస్‌టుడే: తెదేపా ఒక రాజకీయ పార్టీగానే కాకుండా ఒక స్వచ్ఛంద సేవా సంస్థగా పని చేస్తోందని ఆ పార్టీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం అశోక్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో 17వ డివిజన్‌కు చెందిన తన్నేరు కనకారావు వైద్య ఖర్చులకు రూ.10 వేలు, చుట్టుగుంటకు చెందిన సి.హెచ్. ధరణి కళాశాల ఫీజుకు రూ.10 వేలను క్రాంతికుమార్ వితరణగా అందించారు. క్రాంతికుమార్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్ ద్వారా పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తున్నట్లు వివరించారు. వరదలు, విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బాధితులను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. బసవ తారకం పేరుతో క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటు చేసి ఖరీదైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

ఆటోనగర్ అభివృద్ధికి కృషి

పటమట, న్యూస్‌టుడే: రాజకీయాలకు సంబంధం లేకుండా ఆటోనగర్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ది విజయవాడ, నోటిఫైడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఇండస్ట్రియల్ ఏరియాస్ సర్వీస్ పాలకవర్గ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7న ఆటోనగర్‌లో చేపట్టిన మట్టి దిబ్బల తొలగింపు పనులను ఏపీఐఐసీ అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల ఐలా పాలకవర్గ మాజీ సభ్యులు ప్రారంభించారని పేర్కొన్నారు.

విజయవాడ జనరల్ పోస్టాఫీసుగా పేరు మార్పు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా విజయవాడ హెడ్ పోస్టాఫీసు పేరును విజయవాడ జనరల్ పోస్టాఫీసుగా మార్పు చేస్తున్నట్లు రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డి.ఎస్.వి.ఆర్.మూర్తి తెలిపారు. ఈ నెల 13న గుంటూరులో 'ఇండియా పోస్ట్ రన్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. బుధవారం గాంధీనగర్‌లోని పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 8న స్టాంపుల ప్రదర్శన, 9న తపాలా శాఖ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించినట్లు చెప్పారు. 10న సమాజంలో పేద, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి 'అంత్యోదయ దివస్' కార్యక్రమంలో భాగంగా అధికారులతో డివిజన్ స్థాయిలో సెమినార్లు, ఆధార్ నమోదుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు, సుకన్య సమృద్ధి ఖాతాలు, బీమా డ్రైవ్‌లు, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సమ్మేళనంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. 13న గుంటూరులో నిర్వహించే కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభిస్తారని వెల్లడించారు.

క్వార్టర్ ఫైనల్స్‌కు బ్యాడ్మింటన్ టోర్నీ



బాలికల డబుల్స్‌లో తలపడుతున్న షట్లర్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని సీహెచ్ఆర్‌కే వీఎంసీ, ఎస్ఎస్‌బీఏ ఇండోర్ స్టేడియాల్లో జరుగుతున్న జాతీయ సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నీలో అండర్-15, 17 బాలబాలికల డబుల్స్ విభాగాల్లో ఎనిమిదేసి జోడీలు క్వార్టర్ ఫైనల్స్‌లో ప్రవేశించాయి. బుధవారం జరిగిన మ్యాచ్‌ల్లో పలువురు క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. అండర్-15 బాలబాలికల సింగిల్స్‌లో రాష్ట్రానికి చెందిన కె.నాగచైతన్యరెడ్డి, కె.రాహుల్, జె.నక్షత్ర తమ సమీప ప్రత్యర్థులపై విజయం సాధించి మూడో రౌండ్‌లో ప్రవేశించారు. అండర్-15 బాలికల డబుల్స్‌లో త్రిషిత దీప్తి-శ్రీశ్లోక కాటంరెడ్డి జోడీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. అండర్-17 బాలుర సింగిల్స్‌లో పి.బాల ప్రణయ్ మూడో రౌండ్‌కు చేరుకోగా.. బాలుర డబుల్స్‌లో టి.చరణ్ రామ్-వీరంరెడ్డి హరికృష్ణ (ఏపీ), పి.బాలప్రణయ్ (ఏపీ)-ప్రణిత్ సోమని (మధ్యప్రదేశ్) జోడీలు తమ సమీప ప్రత్యర్థులు ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

★ పట్టణంలోని సత్యనారాయణపురం నెహ్రూ బొమ్మ సెంటర్‌లో వీధి దీపాన్ని పిచ్చిచెట్లు కమ్మేసినట్లు ఎంవీ వెంకటేశ్వరరావు మున్సిపాలిటీకి ఫిర్యాదు చేశారు. తీగ తొలగిస్తామని కమిషనర్ రామ్మోహనరావు తెలిపారు.

★ పండగల సమయంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లు రద్దీగా మారి రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికురాలు శ్రీదేవి పట్టణ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్సై వెంకటేశ్వరరావు సిబ్బందిని నియమించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, జగ్గయ్యపేట

రాయితీపై ఉల్లి, టమాటా

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట రైతుబజారులో రాయితీ ధరపై ఉల్లి, టమాటా విక్రయ కేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేసినట్లు ఎస్టేట్ అధికారి రమణ తెలిపారు. ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కౌంటర్‌లో టమాటా కిలో రూ.50, ఉల్లిపాయలు కిలో రూ.35 విక్రయిస్తున్నట్లు తెలిపారు.

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు



పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని ముచ్చింతాల వద్ద గత నెలలో వచ్చిన మునేరు వరదకు కొట్టుకుపోయిన తాగునీటి పైపులైన్‌కు అధికారులు మంగళవారం మరమ్మతు పనులు చేపట్టారు. మునేరు వరద ప్రవాహం గ్రామ శివారుగా ప్రవహించడంతో రహదారితో పాటు పైపులైన్ కొట్టుకుపోయింది. నెల రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న స్థానికులు సమస్యను గతవారం ముచ్చింతాల వచ్చిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య దృష్టికి తీసుకువెళ్లారు. మరమ్మతులు చేపట్టాలని ఆయన ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పనులు చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రకృతి విపత్తుల నుంచి రక్షణ కల్పించండి

శ్రీగురుధామ్‌కు తాతయ్య పాదయాత్ర



వెంకటరమణ దంపతులతో కలిసి మూలా నక్షత్ర హోమంలో పాల్గొన్న శాసనసభ్యుడు శ్రీరాం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాల నివారణ, మంచి పరిపాలనకు అందరి సహకారం సాకారం కావాలని సంకల్పిస్తూ శ్రీరాంతాతయ్య బుధవారం సకుటుంబ సపరివార సమేతంగా శ్రీగురుధామ్ ధర్మక్షేత్రానికి పాదయాత్ర నిర్వహించారు. ఇంటి సమీపంలోని స్వయంభూ గణపతి ఆలయం నుంచి మొదలైన పాదయాత్రలో నాయకులు, అభిమానులు పాల్గొనగా, ఆయన సతీమణి అమ్మాజీ ఆధ్వర్యంలో మహిళా నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు. పాదయాత్రగా శ్రీగురుధామ్‌కు చేరుకున్న వారికి తాత్వికులు గెంటేల వెంకటరమణ, వసంతలక్ష్మి గురు దంపతులు అల్పాహార ఆతిథ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ సమాజహితం అందరి ధ్యేయం కావాలని, అందుకోసం చేసే సత్కార్యాలన్నీ ఎంతో పుణ్యప్రదమైనవన్నారు. తాతయ్య దంపతులతోపాటు శ్రీరాం చినబాబు దంపతులు, నాయకులు ఆచంట సునీత, కట్టానరసింహారావు, గద్దె రాజ్యలక్ష్మి, కల్యాణం కృష్ణారావు తదితరులు శ్రీగురుధామ్‌లో జరిగిన మూలనక్షత్ర హోమం, సద్గురుపూజలు, శరన్నవరాత్రి మండపంలో శ్రీమహాసరస్వతి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ప్రపంచాన్ని భయపెడుతున్న విపత్తులు, యుద్ధాల నుంచి రక్షణ కల్పించమని దైవాన్ని ప్రార్థించడం కోసం ఈ సత్కార్యం చేపట్టామని తెలిపారు.

అన్నదాత గుండెకోత

భారీగా కోతకు గురవుతున్న భూములు

లబోదిబోమంటున్న అన్నదాతలు

పెనుగంచిప్రోలు, వత్సవాయి, న్యూస్‌టుడే



దివ్వెల నారాయణరావుకు పెనుగంచిప్రోలు వద్ద మునేరు పక్కనే 7 ఎకరాల మామిడి తోట ఉంది. గత నెలలో వచ్చిన వరదకు సుమారు ఎకరం మేర భూమి కోతకు గురై నదిలో కలిసిపోవడంతో 20 ఏళ్లుగా పెంచుతున్న మామిడి, టేకు చెట్లు కొట్టుకుపోయాయి. ప్రస్తుతం ఇక్కడ ఎకరా భూమి విలువ రూ.50 లక్షలు పలుకుతోంది. గత ఏడాది వచ్చిన వరదకు సుమారు 25 సెంట్ల వరకు కోత పడింది. మరోసారి వరదలు వస్తే మరింత భూమి కోల్పోయే అవకాశం ఉండడంతో పొలం గట్టును పటిష్ఠ పరిచేందుకు భారీ రాళ్లు, మట్టితో కట్టలు ఏర్పాటు చేస్తున్నారు. భూమి కోల్పోయిన ఎకరా మేర మట్టి నింపేందుకు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతోందని ఆయన చెబుతున్నారు. ఇలాంటి సమస్యను ఒక్క నారాయణరావే కాదు.. భూములు కోతకు గురైన వందలాది మంది రైతులు ఎదుర్కొంటున్నారు. కృష్ణా నదికి ఉపనదిగా ఉన్న మునేరు జిల్లాలో వత్సవాయి మండలం పోలంపల్లి నుంచి మొదలై చందర్లపాడు మండలం ఏటూరు వద్ద కృష్ణా నదిలో కలుస్తోంది. తెలంగాణలోని ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వర్షాలు కురిస్తే మునేరుకు వరద చేరుతోంది. సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు మునేరు ఉగ్రరూపం దాల్చి ఖమ్మం నగరాన్ని ముంచేసిన విషయం తెలిసిందే. అక్కడి నుంచి వచ్చిన భారీ వరద ఎన్టీఆర్ జిల్లాలోని 30 గ్రామాల్లోని పొలాలను ముంచెత్తింది. అదే సమయంలో కృష్ణా నదికి భారీ వరద పోటెత్తడంతో మునేరులో నీరు ఎగదన్ని నదికి ఇరువైపులా ఉన్న భూములను కోతకు గురిచేయడంతో విలువైన భూములు నదిలో కలిసిపోయాయి. వత్సవాయి మండలం పోలంపల్లి, కన్నెవీడు, ఇందుగుపల్లి, గంగవెల్లి, పోచవరం, లింగాల, చిట్యాల, ఆళ్లూరుపాడు, వేమవరం, పెనుగంచిప్రోలు, ముచ్చింతాల, అనిగండ్లపాడు, గుమ్మడిదుర్రు, వెల్దుర్తిపాడు, కొండూరు, మాగల్లు, రామిరెడ్డిపల్లి, పాతకంచల, అంబారుపేట, దిగువ చందర్లపాడు మండలం వరకు ఉన్న గ్రామాల్లోని భూములు కోతకు గురయ్యాయి.



పెనుగంచిప్రోలు వద్ద కోసుకుపోయిన మామిడి తోట



మునేరు తీరాన రైతుల భూములు

ప్రభుత్వం ఆదుకోవాలి

వరదకు భారీగా కోతకు గురైన భూములకు కట్టలు ఏర్పాటు చేసుకోవాలంటే రైతులకు తలకు మించిన భారంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం ఆర్థికసాయం చేయాలని వారు కోరుతున్నారు. పెనుగంచిప్రోలు వద్ద కాంక్రీటు గోడ నిర్మాణం చేయాలని భూయజమానులు గడిచిన పదేళ్లుగా ప్రభుత్వానికి అర్జీలు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడడంతో ఈ సారి వచ్చే వరదకు నష్టం జరగకముందే ముందస్తు చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



సరస్వతీ అలంకరణలో మరిడీమహాలక్ష్మి



నందిగామ శివాలయంలో..



కంచికచర్ల: వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో..



కంచికచర్ల: పాత శివాలయంలో..



చందర్లపాడులో...



జగ్గయ్యపేట: స్వయంభూ కనకదుర్గాలయంలో ...



జగ్గయ్యపేట: మార్కండేయస్వామి ఆలయ మండపంలో ...




చెర్వుకొమ్ముపాలెం శివాలయంలో..

సరస్వతీ నమస్తుభ్యం

న్యూస్‌టుడే బృందం: దేవీ శరన్నవరాత్రులను నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోని దేవాలయాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారు భక్తులకు సరస్వతీదేవిగా దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా ఆలయాల్లో సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. చిన్నారులకు చదువుల తల్లి దీవెనలు ఇప్పించారు. అక్షరాభ్యాసాలు చేశారు. పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్న సమారాధన చేశారు.



వత్సవాయిలో..



పెనుగంచిప్రోలు డౌన్ సెంటర్‌లో...



పల్లగిరిపై సామూహిక కుంకుమార్చన



జగ్గయ్యపేట: చెన్న కేశవాలయంలో బతుకమ్మ ఉత్సవం



జగ్గయ్యపేట గ్రామీణం: ముక్త్యాల గ్రామంలో..



జగ్గయ్యపేట గ్రామీణం: అన్నవరంలో



తిరుపతమ్మ ఆలయంలో నిర్వహించిన అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు



బతుకమ్మలతో సునీత, గురు కుటుంబ సభ్యులు



అనుమంచిపల్లి: ఆకట్టుకున్న విద్యార్థినుల కూచిపూడి నృత్యం



అంబారుపేట సత్యమ్మతల్లి దేవాలయంలో భక్తులు

వరద బాధితులకు వంట సామగ్రి



మహిళకు సామగ్రి అందజేస్తున్న ఆర్డీవో బాలకృష్ణ, తహశీల్దార్ సురేష్ తదితరులు

నందిగామ, న్యూస్‌టుడే: వరద బాధితులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తమవంతు సహాయం చేసినట్లు ఆర్డీవో బాలకృష్ణ తెలిపారు. స్థానిక బాబూ జగ్జీవన్‌రాం భవనంలో బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వంద మంది వరద బాధితులకు వంట సామగ్రి, హైజెనిక్ కిట్లు ఆర్డీవో అందజేశారు. తహశీల్దార్ నూతక్కి సురేష్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పరిశీలకుడు జి.రంజిత్‌కుమార్, స్థానిక అధ్యక్షుడు పారేపల్లి సాయిబాబు, కార్యదర్శి పటాపంచల రామారావు, ప్రతినిధులు రామిరెడ్డి శ్రీధర్, వీసం శ్రీధర్, కౌన్సిలర్ అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

80 కుటుంబాలకు సాయం



బియ్యం, దుప్పట్లతో దాత దేవసహాయం, బాధితులు

నందిగామ గ్రామీణం: కొండూరు గ్రామంలో బుధవారం 80 వరద బాధిత కుటుంబాలకు నందిగామ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ, డూలాస్ ట్రస్టు ఆధ్వర్యంలో బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఇటీవల తోడేళ్లవాగు వరదతో ఎస్సీకాలనీలో కొందరు తీవ్రంగా నష్టపోయారు. పక్షవాతంతో బాధపడుతున్న జరుగుమల్లి రవికి డాక్టర్ పగిడిపల్లి మణిఆనంద్ రూ.6 వేల విలువైన మందులు అందజేశారు. ట్రస్టు ఛైర్మన్ పగిడిపల్లి దేవసహాయం, సభ్యులు పగిడిపల్లి జ్ఞానవరకుమార్, పోపూరి మృత్యుంజయరావు, ప్రధానోపాధ్యాయిని ఎం.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పట్టణ మహిళా సమైక్య కార్యవర్గం ఎన్నిక



సీఎంఎంకు మొక్క అందిస్తున్న నూతన కమిటీ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: వేలాది మంది మహిళల్లో స్వయం ఉపాధి, స్వశక్తి స్ఫూర్తిని నింపే మెప్మాను మరింత పరిపుష్టం చేయడం కోసం పట్టణ మహిళా సమైక్య కృషి చేయాలని సిటీ మిషన్ మేనేజర్(సీఎంఎం) ఎం.సత్యవతి సూచించారు. బుధవారం స్థానిక మెప్మా కార్యాలయంలో మహాజన సభను నిర్వహించిన ఆమె నూతన పాలకవర్గ ఎన్నికకు సారథ్యం వహించారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ నజీమూన్, గోనెల పద్మావతి, కోశాధికారిగా కోమటి ఝాన్సీ, ఉపాధ్యక్షులుగా కె. పావని, సహాయ కార్యదర్శిగా అనపర్తి పద్మలతోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన పాలకవర్గం సీఎంఎంకు పూలమొక్కను అందజేసి సత్కరించారు. సీవోలు నిర్మలాకుమారి, వెంకట్, శ్రీదుర్గ, టీఎల్ఎఫ్ ఆర్పీలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ దుకాణాల్లో తనిఖీ



తనిఖీ చేస్తున్న ఏఎస్‌వో శ్రీనివాసరావు, డి.టి. రామ్మూర్తిరెడ్డి

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలోని రెండు ప్రధాన హోల్‌సేల్ ఆయిల్ దుకాణాల్లో పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాసరావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వంట నూనెల నిల్వలను పరిశీలించారు. దుకాణాల్లో రికార్డుల ప్రకారం నూనె నిల్వలు ఉన్నాయో లేదో పరిశీలించారు. పీడీఎస్ డిప్యూటీ తహసీల్దారు రామ్మూర్తి రెడ్డి పాల్గొన్నారు. కొందరు కృత్రిమ కొరత సృష్టించి వంట నూనెల ధరలు పెంపునకు కారణమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు చేస్తున్నారు.

సొంత భవనాల్లేవు.... అసౌకర్యాల నెలవు

నందిగామ, న్యూస్‌టుడే

ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్ని ఇచ్చే ప్రభుత్వ శాఖల కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వాటిల్లో కనీస సౌకర్యాలు లేవు. ఉద్యోగులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సొంత భవనాలు నిర్మించాలని మూడు దశాబ్దాలుగా కోరుతున్నా ఫలితం ఉండట్లేదు.

ఆదాయం బాగున్నా..

రెవెన్యూ డివిజన్ కేంద్రమైన నందిగామలో కీలకమైన ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయం, ఎక్సైజ్ స్టేషన్ అద్దె భవనాల్లో ఉన్నాయి. పాత బైపాస్ రోడ్డులోని ప్రైవేట్ భవనాలకు అద్దెలు చెల్లిస్తూ కార్యాలయాలు కొనసాగిస్తున్నారు. ఆర్టీవో కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఏటా సుమారు రూ. 30 కోట్ల వరకు ఆదాయం వస్తోందని అంచనా. దాని పరిధిలో ఏడు మండలాలు ఉన్నాయి. రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు రవాణా శాఖ పనులపై కార్యాలయానికి వస్తుంటారు. ఆర్టీవోతో పాటు బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు, ఉద్యోగులు విధులు నిర్వహిస్తుంటారు. ఇంతటి కీలకమైన కార్యాలయానికి సొంత భవనం లేదు. ఎన్నో ఏళ్లుగా అద్దె భవనంలోనే నిర్వహిస్తున్నారు. కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పని అయ్యే వరకు నిలబడి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు జప్తు చేసిన వాహనాలు పెట్టుకునేందుకు స్థలం లేదు. ప్రైవేట్ స్థలంలో ఉంచుతున్నారు. ఆదాయం వచ్చే కార్యాలయానికి సొంత భవనం నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



అద్దె భవనంలో ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయం

ఆర్టీవో పద్మావతి దీనిపై మాట్లాడుతూ.. సొంత భవనం నిర్మాణం ప్రతిపాదన లేదని, ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్తామని తెలిపారు.

రూ. కోట్లలో రాబడి

ఎక్సైజ్ శాఖ కార్యాలయం కూడా ప్రైవేట్ భవనంలోనే కొనసాగుతోంది. ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రభుత్వ మద్యం దుకాణాలు నిర్వహించారు. దీని పరిధిలో నందిగామ, పెనుగంచిప్రోలు, చందర్లపాడు మండలాలున్నాయి. మద్యం అమ్మకాల ద్వారా రూ. కోట్లలో ఆదాయం సమకూరింది. అయినా సొంత భవన నిర్మాణంపై దృష్టి సారించలేదు. ప్రస్తుతం మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 13 దుకాణాలకు 400పైగా దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికే తిరిగి ఇవ్వని దరఖాస్తుల ఫీజుల రూపేణా రూ.8 కోట్ల ఆదాయం వచ్చింది. రాబడి బాగున్నా.. సొంత భవనాల నిర్మాణంపై దృష్టి సారించడం లేదు. వసతులు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వెంటనే నూతన కార్యాలయాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

వీరులపాడు: అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం బుధవారం చేసుకున్నారు. అధికారుల సమాచారం మేరకు...వి. అన్నవరానికి చెందిన పోలినేని వీరేష్ తన ఇంట్లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచాడన్న సమాచారంతో దాడి చేసిన అధికారులు 7.50 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పౌర సరఫరాల డీటీ సుమతి తెలిపారు.

పోషకాహారం అందజేత

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక కర్లపాటి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హెచ్ఐవీ బాధిత బాలలకు నెలకు సరిపోయే పోషకాహారాన్ని అందజేశారు. బుధవారం కర్లపాటి ట్రస్టు భవనంలో కర్లపాటి శ్రీనివాసరావు ఆహారంతోపాటు బాలలకు దుప్పట్లను వితరణగా అందించారు.

ఉచిత పశువైద్య శిబిరం

నందిగామ గ్రామీణం : ఐతవరంలో బుధవారం గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం, పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచి నాయుడు ఉదయలక్ష్మి ప్రారంభించారు. పశువైద్యులు జశ్వంత్‌రెడ్డి, పి.సాగరిక వైద్యం చేశారు. పశుపోషకులకు ఉచితంగా మందులు, పోషకాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

యువకులకు తీవ్ర గాయాలు

వత్సవాయి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. నెల్లూరు జిల్లా కావలికి చెందిన ఎం.చంద్, సి.ప్రవీణ్ కుటుంబ సభ్యులతో కలిసి బాతుల పెంపకం నిమిత్తం లింగాల వద్ద ఉంటున్నారు. బుధవారం రాత్రి చంద్, ప్రవీణ్‌లు ద్విచక్రవాహనంపై లింగాల నుంచి పెనుగంచిప్రోలు వస్తుండగా మక్కపేట వద్ద రహదారిపై గుంతను తప్పించే క్రమంలో అదుపు తప్పి కింద పడ్డారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరువాత విజయవాడ ఆస్పత్రికి తీసుకువెళ్లారు.

శివాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో పునర్నిర్మాణం చేస్తున్న శంభులింగేశ్వరస్వామి ఆలయానికి పెనుగంచిప్రోలుకు చెందిన షేక్ మీరాబాబు కుమార్తె ప్రవాసాంధ్రురాలు షేక్ జాన్‌బీ రూ.లక్ష విరాళంగా అందించినట్లు దేవాలయ ట్రస్ట్ ఛైర్మన్ వాసిరెడ్డి బెనర్జీ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని వినతి

పెనుగంచిప్రోలు: గుమ్మడిదుర్రు సమీపంలోని మునేరు నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతూ బుధవారం ఆ గ్రామ తెదేపా నాయకులు పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ట్రాక్టర్లతో ఇసుక తలిస్తుండడంతో డొంకరోడ్లు ధ్వంసం అవుతున్నాయని, పలుచోట్ల సాగునీటి పైపులైన్లు దెబ్బతింటున్నాయని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇసుక రవాణా ఆపకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని తెలిపారు. తెదేపా నాయకుడు పొందూరి శ్రీనివాసరావు, పలువురు కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

సత్యమ్మతల్లి సేవలో నందమూరి కుటుంబ సభ్యులు

నందిగామ గ్రామీణం: అంబారుపేట సత్యమ్మతల్లిని బుధవారం తెదేపా నాయకుడు దివంగత నందమూరి హరికృష్ణ సతీమణి, ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వారిని ఉత్సవ కమిటీ ఛైర్మన్ మాధవ్, ఈవో హరిగోపీనాథ్, సభ్యులు స్వాగతించి అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించారు.

భవనాలు అక్రమంగా నిర్మిస్తే చర్యలు

నందిగామ: అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్థానిక పురపాలక సంఘ కమిషనర్ రమణబాబు హెచ్చరించారు. పట్టణంలో బుధవారం పలు నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అనంతరం రక్షిత మంచినీటి ట్యాంకుల వద్ద వార్డులకు తాగునీరు సరఫరా సమయాల గురించి ఉద్యోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం సూపర్‌వైజర్ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ పశ్చిమ

నేత్రపర్వం.. నగరోత్సవం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దసరా వేడుకల్లో భాగంగా గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్ల నగరోత్సవం కనకదుర్గానగర్‌లో నేత్రపర్వంగా బుధవారం సాయంత్రం నిర్వహించారు. అలంకరించిన వాహనంపై ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు పూజ చేసి హారతి ఇచ్చారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ ఆదిదంపతుల నగరోత్సవాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించారు. నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.


నగరోత్సవంలో నృత్య కళాకారులు


సంగీత కళాకారుల గాత్ర కచేరి

జగన్మాతకు కళా నైవేద్యం : దసరా వేడుకల్లో భాగంగా పలువురు కళాకారులు కనకదుర్గానగర్‌లోని కళావేదికపై సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరించారు. గోదా నాగమణి బృందం భజన సంకీర్తన, సీహెచ్ ఆనంద్ బృందం కూచిపూడి నృత్యం, పి. సాత్విక మహాదేశ్వరి కర్ణాటక సంగీత గాత్ర కచేరీతో కళా నైవేద్యాన్ని అర్పించారు.

వరద బాధితులకు సరకుల పంపిణీ

చిట్టినగర్: బుడమేరు వరద బాధితులకు ఇతోధికంగా సాయం అందించేందుకు ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని ఆంధ్రప్రదేశ్ బిల్డర్స్ అసోసియేషన్ ఛైర్మన్ నాగమల్లేశ్వరరావు అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి సెంటర్ ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం కేఎల్‌రావు నగర్‌లోని సరస్వతీప్లాజా వద్ద నిత్యావసర సరకుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కేఎల్‌రావునగర్‌తో పాటు అజిత్‌సింగ్‌నగర్, పాత, కొత్త రాజరాజేశ్వరీపేట ప్రాంతాల్లో కూడా సరకుల కిట్లు పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో బలివాడ శివకుమార్ పట్నాయక్, మధుసూదనరెడ్డి, రాజశేఖర్, రాజు పాల్గొన్నారు.

చదువుల తల్లీ నమోస్తుతే

చిట్టినగర్, న్యూస్‌టుడే

దసరా వేడుకల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై సరస్వతీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. వీణాపాణిని కనులారా వీక్షించి తమ కోర్కెలు చెప్పుకొనేందుకు విద్యార్థులు తరలి వచ్చారు. ఎలాంటి విఘ్నాలు లేకుండా విద్యాభ్యాసం సాగాలని, ఉన్నతస్థాయికి ఎదిగేలా అమ్మవారు దివ్య ఆశీస్సులు వేడుకున్నారు. బుధవారం మూలానక్షత్రం సందర్భంగా అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఎక్కడా తోపులాటలకు, ఇబ్బందులకు తావు లేకుండా ఆలయం వారు ఏర్పాట్లు చేశారని అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. ఈ మేరకు వారు 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

తెల్లవారుజామునే వచ్చాం..
- లక్ష్మీప్రణతి, లక్ష్మీ దివ్య, అజిత్‌సింగ్‌నగర్



సరస్వతీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు మేం తెల్లవారుజామునే వచ్చాం. క్యూ మార్గంలో కొండకు చేరుకున్నాం. అమ్మవారి దర్శనం బాగా జరిగింది. ఏర్పాట్లు బాగున్నాయి. భారీగా తరలివచ్చిన భక్తులను నియంత్రిస్తూ విడతల వారీగా పంపడంతో ఎక్కడా పొరపాట్లు జరగలేదు. మేం బీటెక్ చదువుతున్నాం. మాకు మంచి ర్యాంకులు రావాలని అమ్మను వేడుకున్నాం. మేము కష్టపడి చదువుతాం. కరుణించి మాకు ఆశీసులు ఇచ్చి, చదువులో బాగా రాణించేలా దయ చూపమని కోరుకున్నాం.

క్యూలైన్ల నిర్వహణ బాగుంది
- నిఖిత, భార్గవి, గోసాల



మూలానక్షత్రం సందర్భంగా దర్శనానికి చేసిన ఏర్పాట్లు బాగున్నాయి. క్యూలైన్లలో పారిశుద్ధ్య చర్యలు బాగున్నాయి. తాగునీరు ఎక్కడికక్కడ సీసాలు అందించడం బాగుంది. అమ్మవారి దివ్యస్వరూపం చూసి తరించాం. మా చదువులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా ముందుకు సాగేలా సరస్వతీదేవి కటాక్షం ఉండాలని, మంచి మార్కులతో ముందుండే విధంగా శక్తి ఇవ్వాలని ప్రార్థించాం. భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగేందుకు, అన్ని విధాలుగా అండదండలుగా ఉండాలని కోరుకున్నాం. చదువులతల్లి జేజేలు పలికాం.


అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు

3 గంటల్లో దర్శనం అయింది
- లక్ష్మణ్, సాయి, గంగూరు



బీటెక్ చదువుతున్నాం. సర్వతీదేవిని దర్శించుకునేందుకు తెల్లవారుజామున 4 గంటలకు దర్శనానికి వచ్చాం. 3 గంటల్లో చదువుల శారదాదేవిని దర్శించుకున్నాం. చదువులో బాగా రాణించేలా తోడుగా నిలవాలని వేడుకున్నాం. మంచి దర్శనం అయ్యింది. కొండపై చక్కటి ఏర్పాట్లు చేశారు.

బీటెక్ పూర్తి చేసి..
- వినాష్, దీన్‌దయాళ్‌నగర్



నేను ఇంటర్ చదువుతున్నా. సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకున్నాను. చదువులో రాణించి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమ్మ ఆశీస్సులు కోరుకున్నాను. ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించి బీటెక్ పూర్తి చేసి ఉన్నత స్థానానికి ఎదగడమే నా లక్ష్యం. అమ్మవారి ప్రసాదం స్వీకరించాను. అదృష్టంగా భావిస్తున్నాను.

స్నాన ఘాట్ల వద్ద భవానీల రద్దీ

భవానీపురం, న్యూస్‌టుడే : స్నానఘాట్ల వద్ద భవానీ మాల ధరించిన భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది. దూర ప్రాంతాల నుంచి వాహనాల్లో భవానీలు పున్నమి, భవానీఘాట్ల వద్దకు చేరుకున్నారు. దీంతో స్నానఘాట్లు భవానీలు, వారి కుటుంబ సభ్యులతో కోలాహలంగా మారాయి. ఘాట్ వద్ద నుంచి నడుచుకుంటూ అమ్మవారి దర్శనానికి వెళ్లారు. నడవలేని వారిని కుటుంబసభ్యులు వీపుపై ఎక్కించుకుని తీసుకువెళ్లారు.


పున్నమి ఘాట్ వద్ద నుంచి నడుచుకుంటూ వెళ్తున్న భవానీలు


నడవలేకపోతున్న సోదరిని వీపుపై ఎక్కించుకుని వెళ్తున్న సోదరుడు

కిక్కిరిసిన కుమ్మరిపాలెం క్యూలైన్లు

భవానీపురం, న్యూస్‌టుడే : మూలనక్షత్రం రోజున భక్తులతో కుమ్మరిపాలెం క్యూలైను కిక్కిరిసింది. భవానీపురం, విద్యాధరపురం, గొల్లపూడి, ఇబ్రహీంపట్నంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. వారంతా కుమ్మరిపాలెం క్యూలైను మార్గంలో వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రి వెళ్లే మార్గాలను బారికేడ్లతో మూసివేశారు. కేవలం దుర్గగుడి వియాడక్ట్‌లో ఉన్న వారిని మాత్రమే అనుమతించారు.



దర్శనానికి వెళ్తున్న భక్తులు


కుమ్మరిపాలెం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు


ఇంద్రకీలాద్రి మార్గంలో నడుచుకుంటూ వస్తున్న భక్తులు


హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరికి అమ్మవారి చిత్రపటం ఇస్తున్న ఈవో రామారావు


జస్టిస్ కృపాసాగర్ కుటుంబానికి..


చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్


ఆశీర్వచన మండపంలో కలెక్టర్ సృజన కుటుంబం

జగన్మాత సేవలో ప్రముఖులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : దసరా ఉత్సవాల్లో సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న జగన్మాత దుర్గమ్మను పలువురు ప్రముఖులు బుధవారం దర్శించుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హరి, జస్టిస్ కృపాసాగర్ వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి దర్శనానికి వచ్చిన వారికి దేవస్థానం అధికారులు ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో రామారావు వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ❖ ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్ బుధవారం దర్శించుకున్నారు. వేదపండితులు ఆయనకు ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

విజయవాడ జనరల్ పోస్టాఫీసుగా పేరు మార్పు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా విజయవాడ హెడ్ పోస్టాఫీసు పేరును విజయవాడ జనరల్ పోస్టాఫీసుగా మార్పు చేస్తున్నట్లు రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డి.ఎస్.వి.ఆర్.మూర్తి తెలిపారు. ఈ నెల 13న గుంటూరులో 'ఇండియా పోస్ట్ రన్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. బుధవారం గాంధీనగర్‌లోని పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 8న స్టాంపుల ప్రదర్శన, 9న తపాలా శాఖ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించినట్లు చెప్పారు. 10న సమాజంలో పేద, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి 'అంత్యోదయ దివస్' కార్యక్రమంలో భాగంగా అధికారులతో డివిజన్ స్థాయిలో సెమినార్లు, ఆధార్ నమోదుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు, సుకన్య సమృద్ధి ఖాతాలు, బీమా డ్రైవ్‌లు, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సమ్మేళనంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. 13న గుంటూరులో నిర్వహించే కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభిస్తారని వెల్లడించారు.


సరస్వతీదేవిగా చిట్టినగర్ అమ్మవారు


విజయదుర్గా ఆలయంలో..


దాసాంజనేయ దేవస్థానంలో..



వీఎంసీ కాలనీలో..


కొత్తపేటలో ..

జ్ఞానజ్యోతికి ప్రణామం

చిట్టినగర్, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని పలు ఆలయాలలో దేవీశరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. చిట్టినగర్‌లోని కొత్త అమ్మవారి ఆలయంలో, పాల ఫ్యాక్టరీ వద్ద విజయదుర్గ, భీమనవారిపేట గంగానమ్మ, వీఎంసీ కాలనీలోని కనకదుర్గ, కేబీఎన్ కళాశాల ప్రాంగణంలోని దాసాంజనేయ స్వామి, కొత్తపేట గంగానమ్మ, ఆలయాల్లో.. బెజ్జాలమేడ వీధిలోని పద్మనాభ వీఎల్‌సీసీఎస్ కంపెనీ ఆధ్వర్యంలో, మహంతిపురంలోని అబ్దుల్ ఖాదర్ వీధిలోని శాంభవీమాతతా సేవాసమితి నిర్వాహకులు మరుపిళ్ల తిలక్ అండ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో, భీమనవారిపేట గంగానమ్మగుడిలో అమ్మవార్లు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. చండీహోమం, కుంకుమార్చన నిర్వహించారు.


అబ్దుల్‌ఖాదర్ వీధిలో..


బెజ్జాలమేడ వీధిలో ..


హారతి అందుకుంటున్న భక్తులు


చండీ హోమం


నృత్య ప్రదర్శన


క్వారీ సెంటరులో..


పాత శివాలయంలో..


వన్‌టౌన్ పీఎస్‌లో..

వీరబాబు ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే : దసరా వేడుకల్లో ఏడో రోజు బుధవారం చదువుల తల్లి సరస్వతీదేవిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. త్రిశక్తి స్వరూపాల్లో జ్ఞానాన్ని ప్రసాదించే అమ్మవారిని పూజిస్తే జ్ఞాన సంపద వృద్ధి చెందుతుందని భక్తుల విశ్వాసం. వన్‌టౌన్‌లోని శ్రీభ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో, వన్‌టౌన్ పీఎస్‌లో, క్వారీ సెంటరులో కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవార్లను సరస్వతీ దేవిగా అలంకరించారు. ❖ తుమ్మలపల్లి కళాక్షేత్రం సమీపంలోని వీరాబాబు ఆలయంలో సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి బుధవారం దర్శించుకున్నారు. దేవస్థానం నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. నిర్వాహకులు బసవరాజు, మోహనరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


అమ్మవారికి నమస్కరిస్తున్న సుజనా చౌదరి


ఊర్మిళానగర్‌లో సరస్వతి దేవి అలంకారంలో..


భవానీపురంలో అమ్మవారికి పూజలు

భవానీపురం, న్యూస్‌టుడే : హెచ్‌బీ కాలనీలోని సంకల్ప సిద్ధి శిర్డీ సాయిబాబా మందిరంలో చిన్నారులతో కుంకుమ పూజలు చేయించారు. చిన్నారులకు పుస్తకం, పెన్ను, చాక్లెట్లు అందించారు. ఊర్మిళానగర్‌లోని పోలేరమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భవానీపురం నేతాజీ పాఠశాలరోడ్డు, ప్రియదర్శిని కాలనీలో వేడుకలు ఘనంగా జరిగాయి.


హెచ్‌బీ కాలనీలోని సంకల్ప సిద్ధి శిర్డీసాయి బాబా మందిరంలో కుంకుమ పూజలు


వినాయకుడి గుడి వద్ద ఇలా..

కుప్పలుగా చెప్పులు

భవానీపురం, న్యూస్‌టుడే : ఇంద్రకీలాద్రి పరిసరాలు, క్యూలైను మార్గాల్లో కుప్పలుగా చెప్పులు కనిపిస్తున్నాయి. మూలానక్షత్రాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. భక్తులు పాదరక్షలను వినాయకుడి గుడి వద్ద, ఘాట్‌రోడ్డు, కనకదుర్గ ఫ్లైఓవర్ కింద దిగువన, ఇలా...పలు చోట్ల వదిలేసి వెళ్లారు. పారిశుద్ధ్య కార్మికులు వాటిని తొలగించి వాహనాల్లో వేసి పంపుతున్నారు.

సోదరి అదృశ్యంపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే : సోదరి కనిపించటం లేదని సోదరుడు భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవానీపురం ప్రాంతానికి చెందిన యువతి కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటోంది. ఈ నెల 4వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో సోదరుడు భవానీపురం పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు.

నూతన పంపింగ్ బూస్టర్ నిర్మాణం

చిట్టినగర్, న్యూస్‌టుడే : పశ్చిమంలోని 47వ డివిజన్ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సుమారు రూ.5లక్షల వ్యయంతో నూతనంగా పంపింగ్ బూస్టర్ నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే సుజనాచౌదరి కార్యాలయ సిబ్బంది బుధవారం తెలిపారు. చిట్టినగర్‌లోని విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపం వద్ద పంపింగ్ బూస్టర్ నిర్మాణం పనులు ప్రాంభించారని వివరించారు. కొన్ని రోజులుగా టేనర్‌పేట పంపింగ్ బూస్టర్ మరమ్మతులకు గురై మొరాయించడంతో ఆయా ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తిందన్నారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే సుజనాచౌదరి దృష్టికి తీసుకురాగా బూస్టర్ గది నిర్మాణం చేపట్టినట్లు వివరించారు.


పనులు చేస్తున్న కార్మికులు

ఊర్మిళానగర్‌లో అధ్వానంగా డ్రెయినేజీ వ్యవస్థ

భవానీపురం, న్యూస్‌టుడే : భవానీపురం ఊర్మిళానగర్ ప్రాంతంలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. ప్రధాన రహదారి వెంట ఔట్‌ఫాల్ డ్రెయిన్‌తో పాటు అంతర్గత రహదారుల్లోని కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. దీంతో మురుగు పారుదల స్తంభించిపోతోంది. చిన్నపాటి వర్షానికే రహదారిపై నీరు నిలిచిపోతోంది. ఇటీవల వచ్చిన వరదల సమయంలో భారీ ఎత్తున నీరు నిలిచిపోయింది. కొన్ని రోజుల పాటు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. వరద నీరు ఎటూ వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ఊర్మిళానగర్ ప్రధాన రహదారి వెంబడి ఔట్‌ఫాల్ డ్రెయిన్‌ను నగరపాలక సంస్థ పాఠశాల వరకు మాత్రమే నిర్మాణం చేపట్టారు. అక్కడ నుంచి నిర్మించకుండా వదిలేశారు. దీంతో మురుగునీరు రహదారులపై నిలిచిపోతోంది. కాలువల్లో పూడిక తీసే పరిస్థితి లేదు. వ్యర్థాలు, చెత్త భారీ ఎత్తున పేరుకుపోయి ఉంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్థానికులు కోరుతున్నారు.


అభివృద్ధికి నోచుకోని కాలువ

నారీశక్తి ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష

భవానీపురం, న్యూస్‌టుడే : ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భవానీపురం పున్నమి ఘాట్ వద్ద నారీ ఉత్సవం కార్యక్రమ ఏర్పాట్లపై హోం మంత్రి అనిత, అధికారులు బుధవారం సాయంత్రం సమీక్షించారు. దుర్గాఘాట్ వద్ద సమావేశ మందిరంలో సమీక్ష చేశారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. నగర వాసులను అలరించేలా కార్యక్రమాలు రూపొందించినట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

బస్టేషన్‌లో అధ్వానంగా పరిసరాలు

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే

పండిట్ నెహ్రూ బస్టేషన్‌లో పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయని ప్రయాణికులు వాపోతున్నారు. డిపార్చర్, అరైవల్ బ్లాక్ పరిసరాల్లో ఎటు చూసినా వ్యర్థాలు, మూత్రశాలల నుంచి తీవ్ర దుర్వాసన వస్తుండడంతో బస్సుల కోసం ప్లాట్‌ఫాంల వద్ద నిల్చోలేకపోతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుసుం చెల్లించి వినియోగించే మూత్రశాలల పరిస్థితే ఈ విధంగా ఉంటే, ఉచిత మూత్రశాలల పరిస్థితి ఇంకేవిధంగా ఉంటుందో అధికారులే అర్థం చేసుకోవాలంటున్నారు. గతంలో అధికారుల ఆదేశాల మేరకు ఉచిత, రుసుం చెల్లించే మూత్రశాలను నిత్యం

తీవ్ర దుర్గంధభరితంగా మూత్రశాల

మూడు దఫాలుగా రసాయనాలతో శుభ్రం చేసి, దుర్వాసన రాకుండా లెమన్ గ్రాస్ ఆయిల్ వాడేవారు. ప్రస్తుతం పారిశుధ్య సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యంతో బస్టేషన్ పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయని ప్రయాణికులు తెలిపారు. సుమారు రెండు వారాల నుంచి అరైవల్ బ్లాక్‌లో కొరియర్ కార్యాలయం పక్కనే ఇసుక, నాపరాళ్ల వ్యర్థాలను గుట్టలుగా పోశారు. ఇప్పటికి తొలగించే ప్రయత్నం చేయలేదు. డిపార్చర్ బ్లాక్‌కు ఎదురుగా వర్షపునీరు, మురుగు నీరు బయటకు వెళ్లేందుకు, రెండు కాలువలు ఏర్పాటు చేశారు. వాటిలో పూడిక తొలగించకపోవడంతో నీరు రంగుమారి, ముందుకు కదల్లేక ఆ ప్రదేశమంతా దుర్గంధభరితంగా మారిందని ఇటువైపు రాకపోకలు సాగించాలంటే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


డిపార్చర్ బ్లాక్‌కు ఎదురుగా రంగుమారి అధ్వానంగా..


అరైవల్ బ్లాక్‌లో తొలగించని వ్యర్థాలు



అరైవల్ బ్లాక్‌లో తీవ్ర దుర్వాసన వచ్చే మూత్రశాల ప్రాంతం

విజయవాడ మధ్య

మంచినీరు సరఫరా



సీతారాంపురం, న్యూస్‌టుడే : కొత్త రాజరాజేశ్వరిపేటలో గత మూడు రోజులుగా మంచి నీళ్లు రంగుమారి వాసనతో వస్తున్నాయని స్థానిక మహిళ.. 'మేమున్నాం.. మీకు తోడుగా..' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఈ నెల 9వ తేదీన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. వీఎంసీ ఏఈ అరుణ్‌దేవ్ స్పందించారు. మంచినీటి నమూనాలు సేకరించి పరీక్షించారు. స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయించారు. రోజూ ఇదే తరహాలో నీళ్లు ఇవ్వాలని స్థానికులు కోరారు.

పోలీస్ కార్యాలయ పరిపాలనాధికారుల బదిలీ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పోలీస్ కార్యాలయాలు, పోలీస్ కమిషనర్ కార్యాలయాల పరిపాలనాధికారులను (ఏవో) బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయ ఏవో టి.రంగారావును మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్ కార్యాలయానికి బదిలీ చేశారు. కృష్ణాజిల్లా ఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.వి.వి.ఎస్.ఎన్. మూర్తిని కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయానికి పంపారు.

ఆక్రమణల తొలగింపు



షెడ్డు పడేస్తున్న పొక్లెయిన్

అయోధ్యనగర్ (సత్యనారాయణపురం), న్యూస్‌టుడే : స్థానిక 32వ డివిజన్ పరిధిలో అయోధ్యనగర్ అన్న క్యాంటీన్ సమీపంలో వెలసిన ఆక్రమణలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు బుధవారం పూర్తిగా తొలగించారు. ఇక్కడి సమస్యపై 'ఆక్రమణలకు అండదండలు' శీర్షికతో ఈ నెల 8వ తేదీన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

యూజీడీ పూడికతీత



కస్తూరిబాయిపేట, న్యూస్‌టుడే : పుష్పా హోటల్ కూడలి నుంచి సీతారాంపురం కూడలి వైపు.. వేముల శ్యామలాదేవి రోడ్డులో యూజీడీ పొంగి పొర్లుతోంది. దీనిపై ఈ నెల 9వ తేదీన 'మురుగు జరుగు జరుగు..' శీర్షికతో 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు.. యూజీడీలో పేరుకుపోయిన చెత్తను మిషన్ సాయంతో తొలగించి శుభ్రం చేశారు. స్థానికులు, వాహన చోదకులు హర్షం వ్యక్తం చేశారు.

కళ్లెదుటే నిర్మాణం.. కనపడదా అక్రమం..?

బుడమేరు గట్టుపై భారీ కట్టడం
పట్టించుకోని అధికార గణం



పిల్లర్లు వేసి నిర్మాణం చేపట్టారిలా..

విజయవాడ, న్యూస్‌టుడే

ఇటీవల బుడమేరు వరదలు నగరాన్ని ముంచేశాయి. ప్రజలు సర్వం కోల్పోయారు. కాలువ వెంబడి అక్రమ నిర్మాణాలతోనే పెనుముప్పు వాటిల్లిందని నిగ్గుతేల్చారు. ఇలాంటి వాటిని ఉపేక్షించేదిలేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెచ్చరించారు. ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికారులు.. చేష్టలుడిగి చూస్తున్నారు. అక్రమార్కుల ఆగడాలూ ఆగడం లేదు. తాజాగా గుణదలలో మరో భారీకట్టడానికి పునాదులేసేశారు.

గుణదల ఒకటో డివిజన్‌లోని గాంధీజీకాలనీ.. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో చివర ఉంటుంది. ఎవరూ అటువైపు కన్నెత్తి చూడరు. అక్రమార్కులు దీన్నే ఆసరాగా చేసుకున్నారు. బుడమేరు గట్టును ఆక్రమించి భారీ అక్రమ నిర్మాణం కట్టేస్తున్నారు. బుడమేరుకు ఆరు అడుగుల దూరంలోనే.. నిర్మించేస్తున్నారు. ఇలాంటి వాటిని కట్టడి చేయాల్సిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు.. గేట్లెత్తేస్తున్నారు. లోపాయికారిగా అక్రమార్కులకు అండదండలు అందిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నా.. మిన్నకుండిపోతున్నారు. రూ.కోటి విలువైన స్థలం కబ్జాదారుల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోతోంది. బుడమేరు అక్రమ కట్టడాలను తొలగిస్తామంటూ ఒక వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు హెచ్చరిస్తున్నా.. వాటిని లెక్కచేయని కొందరు అధికారులు అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారు.

అక్కడ కట్టడాలు నిషిద్ధం..

ఏలూరు కాలువ, బుడమేరు మధ్యలో గాంధీజీకాలనీ ఉంది. ఇది రామవరప్పాడుకు దగ్గరలోనే ఉంటుంది. బుడమేరు గట్టుపై 250 గజాల ఖాళీ స్థలంలో.. కొందరు పక్కాగా పిల్లర్లు వేశారు. భారీ నిర్మాణ పనులు చేస్తున్నారు. కట్టపై భారీ కట్టడాలు నిషిద్ధం. గత నెలలో వచ్చిన వరదలకు ఈ ప్రాంతం ముంపునకు గురైంది. వరద తగ్గిన తర్వాత.. పట్టపగలే భారీ ఎత్తున అక్రమ నిర్మాణం చేపడుతున్నా అధికారులకు తెలియదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నియంత్రించాల్సిన పట్టణ ప్రణాళికా విభాగం వారు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఇదే డివిజన్‌లో 132 కె.వి. హైటెన్షన్ లైన్ల కిందే భవనం నిర్మిస్తున్నా.. పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ ఖజానాకు గండి..

విజయవాడ నగరంలో ఒకటో డివిజన్ పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది తీరు వివాదాలకు కేంద్రమవుతోంది. పడవల రేవు సెంటరులో.. ఎన్నికలకు ముందు హైటెన్షన్ విద్యుత్తు లైన్ల కింద రెండు షెడ్లు నిర్మించారు. వీటిపై పలు కథనాలు రావడంతో గత నెలలో తొలగించారు. ఈ డివిజన్‌లో అక్రమ నిర్మాణాలను పర్యవేక్షించే అధికారి తీరు వివాదాస్పదమైంది. ఈయన రామవరప్పాడు ఫ్లైవంతెన సమీపంలోని ఒక రేకుల షెడ్‌ను కూల్చేస్తానంటూ హడావుడి చేశారు. కూల్చకుండా ఉండాలంటే రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో.. చంద్రలీల అనే మహిళ గుణదల పోలీస్‌స్టేషన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు సంబంధిత అధికారిపై కేసు నమోదు చేశారు. ఎన్నికల సమయంలో ఆయన బదిలీ కాగా.. మళ్లీ ఇదే డివిజన్‌కు వచ్చారు. డివిజన్‌లో అనేక అక్రమ నిర్మాణాలు వెలిశాయి. నగరపాలకసంస్థ ఆదాయానికి గండి కొట్టేలా.. పదుల సంఖ్యలో వెంచర్లు వేశారు. రెండు నెలల కిందట.. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి... సదరు వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేయవద్దంటూ ప్రకటనలు ఇచ్చారు. పట్టణ ప్రణాళికాధికారులు అక్రమార్కులకు వత్తాసు పలుకుతుండడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తారా.. లేక చర్యలు తీసుకుంటారా.. అని వారంతా ఎదురు చూస్తున్నారు.



పక్కాగా బీమ్‌లతో..

నారీశక్తి ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష

భవానీపురం, న్యూస్‌టుడే : ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భవానీపురం పున్నమి ఘాట్ వద్ద నారీ ఉత్సవం కార్యక్రమ ఏర్పాట్లపై హోం మంత్రి అనిత, అధికారులు బుధవారం సాయంత్రం సమీక్షించారు. దుర్గాఘాట్ వద్ద సమావేశ మందిరంలో సమీక్ష చేశారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. నగర వాసులను అలరించేలా కార్యక్రమాలు రూపొందించినట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

విజయవాడ జనరల్ పోస్టాఫీసుగా పేరు మార్పు



మాట్లాడుతున్న మూర్తి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా విజయవాడ హెడ్ పోస్టాఫీసు పేరును విజయవాడ జనరల్ పోస్టాఫీసుగా మార్పు చేస్తున్నట్లు ఏపీ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ డి.ఎస్.వి.ఆర్.మూర్తి తెలిపారు. ఈ నెల 13న గుంటూరులో 'ఇండియా పోస్ట్ రన్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. బుధవారం గాంధీనగర్‌లోని పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 8న స్టాంపుల ప్రదర్శన, 9న తపాలా శాఖ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించినట్లు చెప్పారు. 10న సమాజంలో పేద, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి 'అంత్యోదయ దివస్' కార్యక్రమంలో భాగంగా అధికారులతో డివిజన్ స్థాయిలో సెమినార్లు, ఆధార్ నమోదుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు, సుకన్య సమృద్ధి ఖాతాలు, బీమా డ్రైవ్‌లు, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సమ్మేళనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. 13న గుంటూరులో నిర్వహించే కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభిస్తారని వెల్లడించారు.

రూ.115 కే పామాయిల్



కౌంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

గాంధీనగర్, న్యూస్‌టుడే : బహిరంగ మార్కెట్లలో లీటరు రూ.130కి పైగా ధర పలుకుతున్న పామాయిల్ ప్యాకెట్లను రైతు బజార్లలో రూ.115కే అందిస్తున్నామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాంబమూర్తిరోడ్డులోని రైతుబజార్లో రాయితీపై అందించే పామాయిల్ విక్రయాల కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలను అదుపు చేయడానికి, పేదలపై భారాన్ని తగ్గించేందుకు వీలుగా ఇప్పటికే చాలా రైతుబజార్లలో తక్కువ ధరకే బియ్యం అందించే కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ సౌకర్యాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పాపారావు, ఏఎస్‌ఓ శ్రీనివాసు నాయుడు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, చెకింగ్ ఇన్‌స్పెక్టర్ భరత్, మణికంఠ, శరత్, రమేష్, రైతుబజార్ అధికారి కిషోర్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకన్న, తెదేపా నాయకులు కె.కోటేశ్వరరావు, బర్మా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

4వేల మందికి అన్నదానం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : సూర్యారావుపేట సూర్యనారాయణ వీధిలో దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం 4వేల మందికి అన్నదానం చేశారు. తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ బాలస్వామి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మూలా నక్షత్రం రోజున అన్నదానం చేస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. చింతా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



వడ్డిస్తున్న బాలస్వామి తదితరులు

ఆలపాటిని గెలిపించుకుందాం

పటమట, న్యూస్‌టుడే: కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు అఖండ విజయం చేకూర్చుదామని, ఆ దిశగా తెదేపా శ్రేణులు పని చేయాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి ఆటోనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులతో ఆలపాటి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. చాలా మంది ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోలేదని, ఆ బాధ్యత కూటమి శ్రేణులు తీసుకోవాలని సూచించారు. ఆలపాటి చేసిన త్యాగానికి గుర్తుగా అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని శ్రేణులను కోరారు. ఆలపాటి మాట్లాడుతూ.. పదవులు లేకపోయినా.. పార్టీయే తమదని భావించి వెన్నుదన్నుగా నిలుస్తున్న శ్రేణులంతా తన గెలుపునకు కృషి చేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, ఉడా మాజీ ఛైర్మన్ గద్దె అనూరాధ, జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, భాజపా నేత పోతంశెట్టి నాగేశ్వరరావు, గద్దె క్రాంతి కుమార్, కార్పొరేటర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుల తల్లీ.. వందనం!



గవర్నర్‌పేట కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణదేవస్థానంలో..




మధురానగర్ అంకమ్మతల్లి శక్తి పీఠంలో సరస్వతీదేవిగా..



దావుబుచ్చయ్య కాలనీలో..



అజిత్‌సింగ్‌నగర్ ఆంధ్రప్రభకాలనీలో..



సూర్యారావుపేట స్వర్ణప్రభ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..



కస్తూరిబాయిపేటలోని ముత్యాలమ్మ గుడిలో..

మధురానగర్, సూర్యారావుపేట, సీతారాంపురం, సత్యనారాయణపురం, న్యూస్‌టుడే : దసరా ఉత్సవాలు ఏడో రోజు మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రం కావటంతో పూజా మందిరాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడిపోయాయి. భారీ సంఖ్యలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు.



కార్మికపురంలోని దుర్గామల్లేశ్వర దాసాంజనేయ స్వామి దేవస్థానంలో..



ముత్యాలంపాడు రామ లింగేశ్వరస్వామి ఆలయంలో..



అయోధ్యనగర్..



సత్యనారాయణపురం శివాలయంలో..



మధురా నగర్ రత్నా గార్డెన్స్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం



దుర్గాపురం పూజల్లో కార్పొరేటర్ లలిత, మహిళలు





జ్యోత్స్న భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్

ప్రముఖుల అశ్రునివాళి

సీతారాంపురం, న్యూస్‌టుడే : ఆలిండియా లాయర్స్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి గుళ్లపల్లి జ్యోత్స్న కు కుటుంబ సభ్యులు, బంధువులు, వివిధ రంగాల్లోని ప్రముఖులు సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనంగా నివాళులర్పించారు. సీతారాంపురం సన్‌రైజ్ హాస్పిటల్ పక్క వీధిలోని స్వగృహానికి జ్యోత్స్న భౌతికకాయాన్ని తీసుకొచ్చారు. ఐద్వా, సీపీఎం పతాకాలు కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. ఆమె భర్త సుంకర రాజేంద్రప్రసాద్‌ను వివిధ రాజకీయ పార్టీల నాయకులు, న్యాయవాదులు, ఇతర ప్రముఖులు ఓదార్చారు. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావులు జ్యోత్స్న భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దేనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, కె.స్వరూపారాణి, జయరావు, ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, ఎంబీవీకే బాధ్యుడు బీఆర్ తులసీరావు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజరుకుమార్, కార్యదర్శి బి.రోజా, రాష్ట్ర నాయకులు ముజఫర్ అహ్మద్, కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబులు అంజలిఘటించారు. డాక్టర్ ప్రమోద్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు సంతాపం తెలియజేశారు. జ్యోత్స్న పార్థివదేహాన్ని గురువారం చినకాకానిలోని ఎన్ఆర్ఐ ఆసుపత్రికి అందజేస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

వరద ఖర్చులపై విచారణ జరపాలి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : వరద ఖర్చులపై ప్రభుత్వం విచారణ జరపాలని న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.పోలారీ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. వరద సందర్భంగా కోటి మంది బాధితుల భోజనాలకు రూ.368 కోట్లు ఖర్చు పెట్టినట్లుగా ప్రకటించారని చెప్పారు. దాతలు అందించినవి కూడా ప్రభుత్వ ఖర్చుల్లో రాసుకున్నారని ఆయన ఆరోపించారు. దాతలు ఇచ్చిన రూ.500 కోట్లపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. చాలా మందికి వరద పరిహారం అందలేదని పేర్కొన్నారు. రెండు వేల ఇళ్లలో చేసిన సర్వేలో 500మందికిపైగా బాధితులకు సరిగా పరిహారం దక్కలేదని చెప్పారు. ఈ విషయంలో కలెక్టరేట్‌లో ఇస్తున్న దరఖాస్తులకు ఎలాంటి రసీదులు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రభుత్వం మళ్లీ సర్వే చేసి బాధితులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే.. ఈ నెల 14న ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పి.పద్మ, మునిశంకర్, దాది శ్రీనివాస్, కె.దుర్గ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగాలి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : అర్జించే స్థాయి నుంచి రాజకీయంగా శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ జి.పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చౌక్‌లో ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ.. నాడు కాన్షిరామ్ బీసీల రాజ్యాధికారం, హక్కుల సాధనకు మొదలు పెట్టిన పోరాటం.. నేడు కులగణన డిమాండ్‌తో కీలక ఘట్టానికి చేరుకుందని చెప్పారు. ఇక తప్పించుకునే పరిస్థితులు ప్రభుత్వాలకు లేవని చెప్పారు. తెదేపా మ్యానిఫెస్టోలో.. చట్టసభల్లో బీసీలకు 33శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇస్తామని పేర్కొందన్నారు. ఇది సాకారం కావాలంటే కులగణన చేయాలన్నారు. సర్వేలు, నైపుణ్య గణనలు అంటూ నాటకాలు ఆడారని మండిపడ్డారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో బీసీలు అధిక స్థాయిలో ఉన్నా.. రాజకీయ పార్టీలు అగ్రవర్ణాలకే ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని విమర్శించారు. కులగణన విషయంలో ఇక ఉపేక్షించమని స్పష్టం చేశారు. దామాషా పద్ధతిలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు టికెట్లు కేటాయించాలని కోరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి మాట్లాడుతూ.. కులగణనతోనే న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కేశన శంకరరావు, వై.కోటేశ్వరరావు, ఏడుకొండలు, మేకా వెంకటేశ్వర్లు గౌడ్, లక్ష్మీనారాయణ, శివప్రసాద్, గోవిందు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసరి రాము సంఘీభావం తెలిపారు.



ధర్నాలో పూర్ణచంద్రరావు, పరంజ్యోతి, శంకరరావు, వెంకటేశ్వర్లు తదతరులు

మాక్సివిజన్‌లో అత్యాధునిక కంటి వైద్యం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : కంటి వ్యాధులకు అత్యాధునిక వైద్యాన్ని మాక్సివిజన్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు హాస్పటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ కాసు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎంజీ రోడ్డులోని మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పటల్‌లో స్మైల్ 500 లేజర్ టెక్నాలజీ చికిత్స విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ... రెఫ్రాక్టివ్ లోపాలు స్మైల్ 500 లేజర్ టెక్నాలజీతో సరి చేస్తే త్వరగా కోలుకుంటారని వివరించారు. స్పష్టంగా దృష్టి రావడమే కాకుండా కార్నియాకు మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. మాక్సీవిజన్ గ్రూప్ సీఈవో వీఎస్ సుధీర్, చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శరత్ బాబు, డైరెక్టర్ డాక్టర్ ఏవీ రామలింగారెడ్డి, చీఫ్ సర్జన్ డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ కాసు ప్రసాద్‌రెడ్డి

పట్టువస్త్రాల సమర్పణ

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారి జన్మనక్షత్రం కావడంతో సత్యనారాయణపురంలోని అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వర దేవస్థానంలోని అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించారు. నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈవో సుపద్మాదేవి, తెదేపా 33వ డివిజన్ ఇన్‌ఛార్జి గార్లపాటి విజయకుమార్, అధ్యక్షుడు నాళం కోటేశ్వరరావు, రామకృష్ణ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు.. చే గువేరా

గాంధీనగర్: గెరిల్లా పోరాట యోధుడు, ధైర్యశాలి చే గువేరా అని ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు అన్నారు. ఏఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం దాసరి భవన్‌లో చే గువేరా వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోవిందరాజులు మాట్లాడుతూ.. క్యూబాలో జన్మించిన చే గువేరా.. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని చెప్పారు. పోరాటమే ఊపిరిగా బతికారని కొనియాడారు. ఆయన్ని ఫ్యాషన్ ఐకాన్‌గా మార్చేసి.. వందల కోట్ల వ్యాపారం చేయడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు సాయి, మోహన్‌ప్రసాద్, పి.పృథ్వీరాజ్, టి.మహేంద్ర పాల్గొన్నారు.

సృష్టికి మూలం.. శక్తి రూపం




కెనాల్ రోడ్డు వద్ద క్యూలైన్లలో భక్తులు


కృష్ణమ్మకు నదీ హారతి..


నగరోత్సవం

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానికి వెళ్లే క్యూలైన్లన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మూలానక్షత్రం సందర్భంగా సరస్వతీమాతను దర్శించుకోవడానికి బుధవారం తెల్లవారుజాము నుంచే లక్షల మంది బారులుదీరారు. - న్యూస్‌టుడే బృందం


ఆలయంలో పూలతో అలంకారం..


సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు వచ్చిన నృత్యకారిణులు


కేరళ డప్పు వాయిద్యాలతో..


మహిళలు, చిన్నారుల కోలాటం


మూలానక్షత్రం సందర్భంగా బుధవారం తెల్లవారుజామున బారులు


వన్‌టౌన్‌కు వెళ్లే సర్వీస్ రోడ్డుపై ఆంక్షలతో భక్తుల అగచాట్లు


హైదరాబాద్ జాతీయ రహదారి నుంచి బస్టాండ్ వైపు నిలిచిన ట్రాఫిక్




భక్తులకు తాగునీరు అందిస్తూ..


నదిలో బోట్లలో ఏర్పాటు చేసిన నవదుర్గల బొమ్మలు

11 నుంచి నారీశక్తి ఉత్సవం

కృష్ణానదీ తీరాన నిర్వహించేందుకు చురుగ్గా ఏర్పాట్లు

భవానీపురం, న్యూస్‌టుడే: కృష్ణానదీ తీరాన పున్నమి ఘాట్ వద్ద ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్న నారీశక్తి ఉత్సవం కార్యక్రమానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. నదీ తీరం వెంబడి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి వేదిక నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇసుక తిన్నెలపై బోట్లలో నవదుర్గల భారీ బొమ్మలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వేదిక వెనుక వైపున కృష్ణానదిలో వాటిని బోట్లలో ఏర్పాటు చేశారు. స్టాల్స్ పనులు కూడా చేస్తున్నారు.


సాంస్కృతిక ప్రదర్శనలు...

వేద.. స్మార్త.. పాఠాల బోధన

రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న పాఠశాల

దుర్గగుడి ఆధ్వర్యంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం

ఈనాడు, అమరావతి


వేద పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు

విజయవాడ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేద, స్మార్త పాఠశాలలో ఏటా వందల మంది విద్యార్థులు వేదాభ్యాసం చేస్తున్నారు. 20 ఏళ్ల కిందట 30 మందితో ఆరంభించిన పాఠశాల దినదినాభివృద్ధి చెందుతూ.. దశాబ్దాలుగా వేద, స్మార్త పాఠాలను విద్యార్థులకు నేర్పిస్తోంది. ప్రస్తుతం 110 మంది విద్యార్థులు దుర్గగుడి వేద పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. పదేళ్ల కిందటి వరకూ దుర్గగుడి ప్రాంగణంలోనే ఈ పాఠశాల ఉండేది. దుర్గగుడి పాత మెట్ల మార్గం పక్కనే ఉండే భవనంలో ఈ పాఠశాల కొనసాగేది. ఆ తర్వాత విజయవాడ శివారులోని పోరంకిలో ప్రత్యేకంగా పాఠశాలను నిర్మించి అక్కడికి తరలించారు. ప్రస్తుతం అక్కడే పాఠశాల కొనసాగుతోంది. ఎనిమిది, 12ఏళ్ల కాల వ్యవధితో కృష్ణ యజుర్వేదానికి సంబంధించిన రెండు కోర్సులను అందిస్తున్నారు. ఏటా మే నెలలో వేద పాఠశాలలో ప్రవేశాలకు పత్రికా ప్రకటన ఇచ్చి.. ప్రక్రియ నిర్వహిస్తుంటారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల్లో అర్హులైన వారికి ప్రవేశాలు కల్పిస్తారు. పాఠశాల ప్రాంగణంలోనే ఉచిత వసతి, భోజన సౌకర్యం కూడా కల్పిస్తారు. ఉపనయనం పూర్తయిన వారు మాత్రమే ప్రవేశాలకు అర్హులు. వేదం చదువుకోవాలని ఆసక్తి ఉండి, ఆర్థిక ఇబ్బందులతో ఉపనయనం చేయించుకోలేని వారి కోసం సామూహిక ఉపనయనాలను సైతం దుర్గగుడి ఆధ్వర్యంలోనే నిర్వహిస్తుంటారు. వేద పాఠశాలలో ఏటేటా విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. 30 మందితో ఆరంభించగా.. తర్వాత ఏటేటా పెరుగుతూ 40, 50, 70, 100 ఇలా పెరుగుతూ వెళ్తున్నారు. ప్రస్తుతం 110 మంది విద్యార్థులకు చేరారు. కోర్సు పూర్తిచేసిన విద్యార్థులు ఏటా బయటకు వెళ్లడం, కొత్తవాళ్లు రావడం జరుగుతోంది.

ఉత్సవ వసతులపై 92 శాతం భక్తుల సంతృప్తి

చిట్టినగర్, న్యూస్‌టుడే: దుర్గమ్మ అనుగ్రహంతో రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై సరస్వతీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో కరవులేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. రాజధాని నిర్మించి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. కూటమిపై నమ్మకంతో గెలిపించిన ప్రజల ఆకాంక్షలను సంపూర్ణంగా నెరవేర్చేందుకు ప్రభుత్వానికి జగన్మాత అనుగ్రహం ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ఆదేశాల మేరకు దేవాదాయశాఖతో పాటు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చక్కగా చేశారన్నారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని, ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.


మంత్రి రామానాయుడు దంపతులకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఈవో రామారావు, వేదపండితులు

అపూర్వం.. జ్ఞానప్రదాయిని దర్శనం


అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్ దంపతులు


మంత్రి సవితకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో రామారావు

ఇంద్రకీలాద్రి: దసరా శరన్నవ వేడుకల్లో జ్ఞానప్రదాయని సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను పలువురు ప్రముఖులు బుధవారం దర్శించుకున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, మంత్రి సవిత కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారి దర్శన ఏర్పాట్లలో ఇబ్బందులను భక్తులను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ స్వర్ణవీణాధారిణిగా అమ్మవారి రూపం అపూర్వం అన్నారు. భక్తులకు అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదాల లోటు లేకుండా అందించామన్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఈవో రామారావు వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

☛ జగన్మాతను జిల్లా కలెక్టర్ సృజన, సీపీ రాజశేఖర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న వేర్వేరుగా దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. అధికారులు వారికి అమ్మవారి చిత్రపటం శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.


మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో


ఆశీర్వచన మండపంలో సీపీ రాజశేఖర్‌బాబు కుటుంబం

నేటి అలంకారం శ్రీ దుర్గాదేవి

10-10-2024, గురువారం



**విద్యుద్దామ సమప్రభాం మృగపతి స్కందస్థితాం భీషణాం
కన్యాభిః కరవాలఖేట విలసద్ధస్తాభిరాసేవితాం
హస్తైశ్చక్రగదాసిఖేట విసిఖాంశ్చాపం గుణం తర్జనీం
బిభ్రాణాం అనలాత్మికాం శశిధరాం దుర్గాం త్రినేత్రాం భజే॥**

దుర్గముడనే రాక్షస సంహారం చేసిన శక్తిస్వరూపం దుర్గాదేవి. కోటిసూర్య ప్రభలతో వెలుగొందే ఈ దేవి భక్తులను సర్వదుర్గతుల నుంచి కాపాడుతుంది. ఈమె మహా ప్రకృతి స్వరూపిణి. ఈ తల్లి ఉపాసన ద్వారా ఈతి బాధలు నశిస్తాయి. గ్రహబాధలు తొలగుతాయి. ఎర్రని వస్త్రాలు ధరించి, ఎర్రని పూలు, అక్షతలతో అమ్మను పూజించి, పులగం నివేదన చేయాలి. **ఓం దుం దుర్గాయై నమః** అనే మంత్రాన్ని జపించాలి. దుర్గాసూక్తం, లలిత అష్టోత్తరం, దుర్గాస్తోత్రాలు పారాయణ చేయాలి. వేదపండితులను ఈరోజు సత్కరిస్తే అమ్మ సంతోషిస్తుంది.

జగన్మాత సేవలో జస్టిస్ దుప్పల వెంకటరమణ


జస్టిస్ దుప్పల వెంకటరమణకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈఓ రామారావు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ బుధవారం సరస్వతీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేదపండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం జస్టిస్ వెంకటరమణకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

అన్ని క్యూలైన్లు.. ఉచిత దర్శనాలే

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మూలానక్షత్రం సందర్భంగా అన్ని క్యూలైన్లలో ఉచిత దర్శనాలు ఏర్పాటు చేశాం. దర్శనానికి వచ్చిన భక్తులకు ఉచితంగా లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నాం. దర్శన ఏర్పాట్లపై ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. దీనిలో 91 శాతం మంది భక్తులు సంతృప్తి తెలిపారు. ఇందుకు అన్ని శాఖల సహకారం ఉంది. ఉత్సవాల్లో ఆఖరి రోజు తెప్పోత్సవం ఆగమ పండితుల నిర్ణయం ప్రకారం జరుగుతుంది.

వైకాపా నేత దేవినేని అవినాష్‌కు అంతరాలయ దర్శనం

- మూలానక్షత్రం రోజున అడ్డదారిలో తీసుకొచ్చిన సిబ్బంది
- ఉన్నతాధికారుల తీవ్ర ఆగ్రహం.. టెంపుల్ ఇన్‌స్పెక్టర్‌పై వేటు
- విధుల నుంచి ఇద్దరు ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది తొలగింపు

ఈనాడు, అమరావతి, ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

విజయవాడ దుర్గగుడిలో నిబంధనలకు విరుద్ధంగా వైకాపా నేత దేవినేని అవినాష్, ఆయన కుటుంబ సభ్యులను అడ్డదారిలో తీసుకొచ్చి మరీ అంతరాలయ దర్శనం బుధవారం చేయించారు. మూలానక్షత్రం రోజున ప్రొటోకాల్ ఉన్న ప్రముఖులకు మినహా ఎవరికీ అంతరాలయ దర్శనాలు లేవని, అన్ని క్యూలైన్లు ఉచితమేనని అధికారులు ముందురోజే ప్రకటించారు. అంతరాలయంలోకి ఎవరూ ప్రవేశించకుండా గేట్‌కు తాళం వేశారు. కానీ వైకాపా నేతలకు మాత్రం ఎలాంటి నిబంధనలు అడ్డులేవన్నట్టుగా కొందరు దేవస్థానం సిబ్బంది వ్యవహరిస్తున్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన దేవాదాయ శాఖ అధికారులు సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన తర్వాత ఆ సమయంలో విధుల్లో ఉన్న టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రత్నారెడ్డిపై సస్పెన్షన్ వేటు వేయడంతో పాటు మరో ఇద్దరు ప్రైవేటు సెక్యూరిటీ సంస్థకు చెందిన గార్డులను విధుల నుంచి తప్పించారు.

దసరా ఉత్సవాల్లో ఘాట్‌రోడ్డు వైపు నుంచి తప్ప.. కనకదుర్గా నగర్ మీదుగా మహామండపం లిఫ్ట్ మార్గంలో నుంచి ఎవరూ రావడానికి వీల్లేదంటూ దేవాదాయశాఖ మంత్రితో పాటు కమిషనర్ సహా ఉన్నతాధికారులంతా కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. అలాంటిది.. మూలానక్షత్రం రోజున ఎలాంటి ప్రొటోకాల్ లేని వైకాపా నాయకుడు దేవినేని అవినాష్, ఆయన కుటుంబాన్ని అడ్డదారిలో దర్జాగా లిఫ్టు మార్గంలో తెల్లవారుజామున ఒంటి గంటన్నర సమయంలో కొండపైకి తెచ్చారు. భక్తులు దర్శనాలు చేసుకుని కిందకు వెళ్లే మార్గం వైపు నుంచి అడ్డదారిలో అంతరాలయం వద్దకు తీసుకొచ్చారు. అంతరాలయం వద్ద వేసిన గేటు తాళం కూడా తెరిచి.. లోపలికి తీసుకెళ్లి తొలి దర్శనం చేయించడం ప్రస్తుతం వివాదంగా మారింది. మూలా నక్షత్రం రోజున ప్రొటోకాల్ ఉన్న ప్రముఖులకు తప్ప అంతరాలయ దర్శనం ఎవరికీ లేదని దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టంగా ప్రకటించారు. దసరా ఉత్సవాలు పూర్తయ్యేవరకు లిఫ్టు మార్గంలో ఎటువంటి దర్శనానికి భక్తులను అనుమతించేది లేదని నగర పోలీసు కమిషనరు రాజశేఖర్ బాబు ప్రకటించారు. కానీ కొందరు సిబ్బందికి ఇవేవీ పట్టడం లేదు. మహామండపం లిఫ్ట్ మార్గంలో పైకి రావాలంటే.. కచ్చితంగా చాలామంది సహకారమే ఉండాలి. పోలీసులు కూడా అడ్డుకుంటారు. అలాంటిది ఇద్దరు ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు అవినాష్ కుటుంబాన్ని వెంటబెట్టుకుని కొండపైకి ఎలా వచ్చారన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. పైగా అంతరాలయ గేటు తాళం తీయాలంటే ప్రధాన ఆలయంలో విధులు నిర్వహించే ఏఈవో, సూపరింటెండెంట్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ అనుమతి ఉండాలి. కానీ ఎలాంటి ప్రొటోకాల్ లేనప్పటికీ ఎలా గేటు తాళం తీశారనేది ప్రస్తుతం వివాదంగా మారింది. ఈ ఘటనలో చాలామంది అధికారుల నిర్లక్ష్యమే ఉన్నా.. కావాలని కిందిస్థాయిలో విధులు నిర్వహించే టెంపుల్ ఇన్‌స్పెక్టర్‌ను బాధ్యుడిని చేసి చేతులు దులిపేసుకున్నారనే విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి.

పోతిన మహేష్ విషయంలోనూ వివాదం..

వైకాపా నాయకుడు పోతిన మహేష్ కుటుంబం, అనుచరులతో కలిసి మూడు రోజుల కిందట అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు కూడా ఎలాంటి ప్రొటోకాల్ లేదు. అయినా దర్జాగా మహేష్ కుటుంబంతో పాటు వచ్చిన వాళ్లందరినీ అంతరాలయం లోనికి అనుమతించారు. ఆ తర్వాత ఆశీర్వచనం అందించి, స్వయంగా ఈవో వచ్చి చిత్రపటాన్ని అందజేశారు. ఆ తర్వాత కొండపై ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ మైక్ పాయింట్ వద్దకు మహేష్ వచ్చి మాట్లాడి వెళ్లారు. ఇదికూడా తీవ్ర దుమారాన్ని రేపింది. గతంలో వైకాపా అధికారంలో ఇదే మహేష్ జనసేనలో ఉన్నప్పుడు, ఇలాగే దసరాలో మీడియా పాయింట్‌లో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే పోలీసులొచ్చి మైక్ లాగేసి అక్కడి నుంచి పంపించేశారు. ఇప్పుడు మాత్రం దర్జాగా వైకాపా నేతలొచ్చి ఆలయంలో రాజమర్యాదలు అందుకుంటున్నారు.